


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 07-12-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 84 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## విశాఖ సాగర తీరాన
# యుద్ధ విమాన మ్యూజియం

- రాష్ట్రానికి తొలిసారిగా వస్తున్న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌చే ప్రారంభం
- కార్గిల్ వంటి వీరోచిత పోరాటాల్లో పాల్గొన్న టి-యూ-142
- 1988 నుండి 2017 వరకు 29 సంవత్సరాలు కీలక సేవలు
- కాలగమనంలో అలసి సాగరతీరాన సేదతీరుతూ...
- భారత నౌకాదళ పరాక్రమాన్ని చాటిచెప్తూ...
- చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే టి-యూ-142 మ్యూజియం





విశాఖపట్నం : గమ్యనగరంగా అన్ని రంగాలలో దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నం పర్యాటక రంగంలో దూసుకుపోతోంది. సుందరమైన సముద్రతీరం, ఆహ్లాదకరమైన వాతావరణం, దేశ విదేశీ పర్యాటకులతో ప్రపంచాన్నే ఆకర్షిస్తూ రాష్ట్రానికి ఆర్థికంగా బలపరుస్తుందనడంలో అతిశయోక్తి లేదు. అంతర్జాతీయ సదస్సులు, పుస్తక పండుగలు, విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు, ఆరోగ్య మేళాలు, సినిమా వేడుకలతో నిత్యం సందడితో అలరించడంతో పాటు విశాఖ సిగలో ఆకర్ణణగా టియూ-142 తరువాయి 2లో

## మందిరాన్ని ఎన్నికలతో
# ముడిపెడతారా?


- దేశం గురించి కాంగ్రెస్‌కు ఏమాత్రం పట్టింపులేదు
- కాంగ్రెస్‌పై విమర్శనాస్త్రాలు

ప్రధాని నరేంద్ర మోదీ



ధంధూక: రామజన్మభూమి-బాబ్రీమసీదు కేసులో కాంగ్రెస్ నేత కపిల్ సిబ్బల్ సుప్రీంకోర్టులో చేసిన వాదనలపై ప్రధాని నరేంద్ర మోదీ తరువాయి 2లో

## ఆంధ్రా తీరం దిశగా
# వాయుగుండం



విశాఖపట్నం : ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడింది. 48 గంటల్లో అది మరింతగా బలపడే అవకాశం ఉంది. మచిలీపట్నానికి 1160 కి.మీ దూరంలో దక్షిణ ఆగ్నేయంగా కేంద్రీకృతమైంది. ఆంధ్రా తీరం దిశగా వాయుగుండం కదులుతోంది. కోస్తా తీరం అధికారులు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని వాతావరణ శాఖ హెచ్చరించింది.



# నేను ప్రజల పక్షం

- ప్రధాన, ముఖ్యమంత్రులు నా బంధువులు కారు
- ప్రజలే నాకు బంధువులు, స్నేహితులు
- డీసీఐ ప్రైవేటీకరణపై మోదీకి లేఖ రాశా
- దీక్ష చేస్తున్న డీసీఐ ఉద్యోగులను పరామర్శ
- నిర్మాణాత్మక రాజకీయాలకే మద్దతు

జనసేన అధినేత పవన్‌కల్యాణ్

విశాఖపట్నం : లాభాల బాటలో ఉన్న డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(డీసీఐ)ను ప్రైవేటీకరించడం సరికాదని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అన్నారు. విశాఖలో తొమ్మిది రోజులుగా దీక్ష చేస్తున్న డీసీఐ ఉద్యోగులను బుధవారం పవన్ పరామర్శించి మద్దతు ప్రకటించారు. సోమవారం ఆత్మహత్య చేసుకున్న డీసీఐ ఉద్యోగి వెంకటేశ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించారు.

ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. డీసీఐని ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేస్తామనడం సరికాదు. సంస్థ ఎదుగుదల వెనుక వెయ్యి మంది ఉద్యోగుల కష్టం ఉంది. ప్రజా సమస్యల నుంచి స్థానిక ఎంపీలు కంభంపాటి హరిబాబు, అవంతి శ్రీనివాస్ తప్పించుకుని తిరుగుతున్నా జనసేన వదిలిపెట్టదు. ప్రజా సమస్యల తరువాయి 2లో



## నేనూ మనిషినే..తప్పులు చేస్తా : రాహుల్



దిల్లీ: నేనూ మనిషినే.. తప్పులు చేస్తా అని అంటున్నారు కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ. మంగళవారం రాహుల్ పెరుగుతున్న నిత్యావసర సరకులను ఉద్దేశించి ఓ ట్వీట్ పెట్టారు. అందులో 2014 నుంచి 2017 వరకు సరకుల ధరలు ఎంత పెరిగాయో వివరిస్తూ.. ధరల శాతాల వివరాలు తప్పుగా పేర్కొన్నారు.

దాంతో భాజపా నేతలతో పాటు నెటిజన్లు కూడా రాహుల్‌కి లెక్కలు రావంటూ కామెంట్లు పెట్టారు. తాజాగా తనపై వస్తున్న కామెంట్లపై రాహుల్ ట్విటర్ ద్వారా స్పందించారు. నా భాజపా స్నేహితులందరికీ.. నేనూ మనిషినే. మనమంతా తప్పులు చేస్తాం. తప్పులు చేస్తుంటేనే జీవితం ఆసక్తికరంగా ఉంటుంది. నా తప్పుని గుర్తించినందుకు ధన్యవాదాలు. నేనెప్పుడు తరువాయి 2లో

## పాదయాత్రతో సమస్యలన్నీ తెలుసుకున్నా : జగన్



అనంతపురం: ఎన్ని కష్టాలు నష్టాలు వచ్చినా ఆత్మవిశ్వాసంతో ప్రజాసంకల్ప యాత్ర పేరుతో పాదయాత్ర చేస్తూ సంచలనం సృష్టిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ఏపీ శాసనసభ విపక్ష నేత వైఎస్ జగన్‌తో ఓ టీవీ ఛానల్ ప్రత్యేక ఇంటర్వ్యూ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో జగన్ మాట్లాడుతూ నా పాదయాత్ర విజయవంతంగా నెల రోజులు పూర్తి చేసుకుంది. పాదయాత్ర అనేది ప్రత్యేక అనుభూతి. ఇంతకుముందు కూడా ప్రజా సమస్యలు తెలియని వ్యక్తిని కాదు. ఓదార్పు యాత్ర కూడా గొప్ప కార్యక్రమం. ఆ కార్యక్రమంతో జనాల్లోకి తరువాయి 2లో

# ఏపీలో నిరుద్యోగులకు శుభవార్త

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. డీఎస్సీ ద్వారా రాష్ట్రంలో భారీగా ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి షెడ్యూల్ ప్రకటించింది. ఈ మేరకు సచివాలయంలో ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి సంబంధించిన ప్రకటనను రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు విడుదల చేశారు. డీఎస్సీ ద్వారా రాష్ట్రంలో మొత్తం 12,370 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. 2018 జూన్ 12 నాటికి ఉపాధ్యాయులకు పోస్టింగ్‌లు ఇవ్వాలని నిర్ణయించినట్టు ఆయన చెప్పారు. ఇందుకోసం డిసెంబర్ 26 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 2వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు.

గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు మంత్రి తెలిపారు. మార్చి 23,24,26 తేదీల్లో జరిగే ఈ పరీక్షలకు అభ్యర్థులు సిద్ధం కావాలని ఆయన సూచించారు. హాల్ టిక్కెట్లును వచ్చే ఏడాది మార్చి 9 వరకు డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ, లాంగ్వేజ్ పండింట్ ఉద్యోగాలు 10,313తో పాటు తొలి దశలో మోడల్ పాఠశాలల్లో 1197 ఉద్యోగాలు, ప్రత్యేక అవసరాలు కల్గిన విద్యార్థుల కోసం మరో 860 ఉద్యోగాలను భర్తీ చేస్తున్నట్టు ఆయన వెల్లడించారు.



**ముఖ్యమైన తేదీలివే..**

డీఎస్సీ నోటిఫికేషన్ - డిసెంబర్ 15న

దరఖాస్తుల స్వీకరణ: డిసెంబర్ 26 నుంచి ఫిబ్రవరి 2 వరకు (ఆన్‌లైన్‌లో)

హాల్‌టికెట్ల డౌన్‌లోడ్‌కు చివరి తేదీ: మార్చి 9

రాత పరీక్షలు : మార్చి 23,24,26

రాత పరీక్ష కీ విడుదల : ఏప్రిల్ 9న

కీపై అభ్యంతరాల స్వీకరణ: ఏప్రిల్ 10 నుంచి 16 వరకు తరువాయి 2లో





## టేకిట్ ఈజీ



బాబువస్తే జాబు వస్తుందని ఇప్పుడు నమ్ముతావా...!

# పెట్టుబడులకు ఆసక్తి కనబరస్తున్న ఎల్‌జీ సంస్థ




- ఓసీఐ కంపెనీ సీఈఓ వు హ్యూమ్ లీతో సమావేశం
- ఎల్‌జీ ప్రెసిడెంట్ సూన్ క్వోన్‌తో సమావేశం
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీ దేశంలోనే నంబర్‌వన్
- పెట్టుబడులు పెట్టాలని ఓసీఐ, ఎల్‌జీ సంస్థలను కోరిన చంద్రబాబు

విజయవాడ: ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు దిగ్గజ ఎలక్ట్రానిక్ సంస్థ ఎల్‌జీ ఆసక్తి కనబరిచింది. దక్షిణకొరియాలో మూడోరోజు పర్యటనలో భాగంగా చంద్రబాబు తొలుత ఓసీఐ కంపెనీ సీఈఓ వు హ్యూమ్ లీతో సమావేశమయ్యారు. ఓసీఐ సంస్థ అమెరికాలోని టెక్సాస్, న్యూజెర్సీ, జార్జియా రాష్ట్రాలు, మలేషియాలో సౌరవిద్యుత్ ప్లాంట్లను నిర్వహిస్తోంది. వివిధ దేశాల్లో తమ సంస్థ జరుపుతున్న కార్యకలాపాలు, తమ శక్తి సామర్థ్యాలపై సంస్థ సీఈఓ ప్రజెంటేషన్ ఇచ్చారు.

భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించేందుకు ఆసక్తిగా ఉన్నట్లు చెప్పారు. గతేడాది విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సుకు హాజరైనట్లు గుర్తుచేశారు. పునరుత్పాదక విద్యుదుత్పత్తి రంగంలో ఆంధ్రప్రదేశ్ విధానం తమకు ఎంతగానో ఆకట్టుకుందని హ్యూమ్ లీ తెలిపారు. ఈ సందర్భంగా సౌర విద్యుత్ రంగంలో పెట్టుబడులు పెట్టాలని చంద్రబాబు తరువాయి 2లో

# ఆంధ్రవిశ్వవిద్యాలయానికి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

### వీసీ ఆచార్య జి. నాగేశ్వర రావు



విశాఖపట్నం : ఆంధ్రవిశ్వవిద్యాలయానికి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రానున్నారు. గురువారం మద్యాహ్నం ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించి ఆచార్యులను, అధికారులను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగిస్తారు. కార్యక్రమాల వివరాలను వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు వెల్లడించారు.గురువారం మద్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వర్సిటీ స్నాతకోత్సవ మందిరంలో కార్యక్రమం జరగనుంది. రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో నూతనంగా నిర్మించనున్న ఇ క్లాస్‌రూమ్, ఇంక్యుబేషన్ కేంద్ర భవన నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరిస్తారు. అనంతరం ఏయూలో ఏర్పాటు చేయనున్న సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్‌ను రాష్ట్రపతి ప్రకటిస్తారు. కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ ఇ.ఎస్.ఎల్ నరసింహన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, రాష్ట్ర హెచ్‌ఆర్‌డి మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎంపీ కె.హరి బాబు, తూర్పు శాసన సభ్యులు వెలగపూడి రామక్రిష్ణబాబు, ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు, రెక్టార్ ఆచార్య కె.గాయిత్రి దేవి, రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావులు పాల్గొంటారు. వీరితో పాటు రాష్ట్ర హెూం మంత్రి ఎన్.చినరాజప్ప, మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు తదితరులను ఆహ్వానించారు. వర్సిటీ పాలక మండలి సభ్యులు, అకడమిక్ సెనేట్ సభ్యులు, వర్సిటీ ఆచార్యులకు, అధికారులకు ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి, గవర్నర్, రాష్ట్రపతి ప్రసంగాలు ఉంటాయి. వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు కార్యక్రమానికి అద్యక్షత వహించి నడిపిస్తారు. కార్యక్రమంలో భాగంగా విశ్వవిద్యాలయంపై మూడు నిమిషాల డాక్యుమెంటరీ, ఏయూ రక్షణ రంగాల సంయుక్త విద్యా కార్యక్రమాల నిర్వహణపై మూడు నిమిషాల డాక్యుమెంటరీలను ప్రదర్శిస్తారు.

కార్యక్రమంలో భాగంగా వర్సిటీ తరపున రాష్ట్రపతిని సత్కరిస్తారు. రాష్ట్రపతి పర్యటన కోసం ఇప్పటికే స్నాతకోత్సవ మందిరాన్ని సిద్దంచేశారు. సుందరంగా అలంకరించి తీర్చిదిద్దారు. అనుబంధ రహదారులకు మరమ్మత్తులు పూర్తిచేసి అవసరమైన ప్రాంతంలో కొత్త రోడ్డు సైతం వేసారు. స్నాకతోత్సవ మందిరం చుట్టూ పచ్చదనం, సుందరీకరణ పనులను సైతం వర్సిటీ నిర్వహించింది.

# రావులపాలెం ఆర్ఐగా కార్తిక్

రావులపాలెం : స్థానిక మండల తహశీల్దారు కార్యాలయంలో ఆర్ఐగా మారే కార్తిక్ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రావుల పాలెం రెవిన్యూ ఇనస్పెక్టరుగా పనిచేస్తున్న కొప్పిశెట్టి చైతన్య రాజమండ్రి రూరల్‌కు బదిలీ కావడంతో ఆస్థానంలో తుని ఆర్.ఐగా పనిచేస్తున్న మారే కార్తిక్ రావులపాలెం ఆర్ఐగా బాధ్యతలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. కార్తిక్ మాట్లాడుతూ తన విధులను సక్రమంగా నిర్వర్తించి, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. ఈ సందర్భముగా తహశీల్దారు సిహెచ్ ఉదయ భాస్కర్, డిప్యూటీ తహశీల్దారు దుర్గారావు, సిబ్బంది, విఆర్ఓలు అభినందించారు

## ప్రభుత్వ పాఠశాలలో టిఎల్ఎమ్ మేళా

రావులపాలెం : స్థానిక జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు ఈ నెల 8 న మండల స్థాయి టిఎల్ఎమ్ మేళా ఏర్పాటు చేయనున్నట్లు బుధవారం ఎమ్ఈఓ ఎమ్. హరి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుండి 8వరకు చదువుచున్న విద్యార్ధులు తయారుచేసిన టిఎల్ఎమ్ (టీచింగ్ లెర్నర్ మెటీరియల్) ప్రదర్శింబడుచున్నదని ఆయన తెలిపారు. ఈ మేళాను అన్ని మేనేజ్‌మంటు విద్యార్ధినీ విద్యార్థులు తిలకించవచ్చని తెలిపారు.

# ఆలమూరులో విద్యార్థి యువజనోత్సవాలు ప్రారంభం




ఆలమూరు : ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్, ఐపిటిఎల ఆధ్వర్యంలో స్థానిక సమత ఆఫీసు గ్రౌండ్‌లోని భగత్‌సింగ్ చెగువెరా క్రీడా మైదానంలో బుధవారం నుండి 10వ తేదీ వరకు నిర్వహించే విద్యార్థి యువజనోత్సవాలు విద్యార్థులు, యువకులు, క్రీడాకారుల ఆనందోత్సవాల మద్య అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. యువపారిశ్రామికవేత్త వంటిపల్లి పాపారావు ఈ ఉత్సవాలను ప్రారంభించగా, ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే ఆటలపోటీలను సీనియర్స్ కబడ్డీ పోటీలను ప్రముఖ పారిశ్రామికవేత్త చల్లా ప్రభాకరరావు, జూనియర్స్ కబడ్డీ పోటీలను మరొక పారిశ్రామికవేత్త రావాడ సత్తిబాబులు ప్రారంభించారు. ముందుగా డా॥బి.ఆర్. అంబేధ్కర్ 62వ వర్ధంతి దినోత్సవం పురస్కరించుకుని క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన అంబేధ్కర్ చిత్రపటానికి పశుసంవర్ధకశాఖ ఎ.డి. డా॥ఓ.రామకృష్ణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ నేడు మన గ్రామీణ క్రీడలను ప్రభుత్వాలు నిర్లక్ష్యానికి గురై చరిత్రలో కలసిపోతున్న తరుణంలో విద్యార్థి యువతరాన్ని జాగృతం చేయడానికి ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్, ఐపిటిఏలు ఈ పోటీలు నిర్వహించడం హర్షనీయం, అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ కన్వీనర్ జి.ఆనంద్, ప్రజాసంఘాల సమాఖ్య అధ్యక్షుడు కె.రామకృష్ణ, ఆ.ప్ర. ప్రజానాట్యమండలి ప్రతినిధి వి.శ్యామ్, శ్రమ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి జె.శేషగిరిరావు, మాజీ సర్పంచ్ నూకపెయ్యి రాజారావు, దళిత హక్కుల పోరాట సమితి ప్రతినిధి కోనాల అంబేధ్కర్, ఆ.ప్ర. మహిళా సమాఖ్య ప్రతినిధులు ఎస్.వరలక్ష్మి, కె.వరలక్ష్మి, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

### పేదల అభ్యున్నతికి కృషిచేసిన

# మహెూన్నత వ్యక్తి అంబేద్కర్

**బేతని సంస్థల కరస్పాండెంట్ గొల్లపల్లి శ్రీధర్**



రావులపాలెం : ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా॥ బి.ఆర్. అంబేద్కర్ 61 వ వర్దంతి సందర్భముగా మండలంలో అంబేద్కర్‌కు ప్రముఖులు ఘన నివాళి అర్పించారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూలు నందు ప్రధానోపాధ్యాయులు పి. సుబ్బరాజు, వెంకటరెడ్డిల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విద్యాభివృద్ధి కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ మన దేశానికి ఆయన చేసిన సేవ, రాజ్యాంగ నిర్మాణం గురించి వివరించారు. వర్దంతి సందర్భముగా విద్యార్ధులకు నిర్వహించిన పాటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, అంబేద్కర్, ఉపాధ్యాయులు, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు. పొడగట్ల పల్లి హైస్కూలులో హెడ్‌మాస్టర్ భమిడిపాటి శ్రీరామచంద్రమూర్తి అధ్యక్షతన అంబేద్కర్ వర్దంతి జరుపుకున్నారు. రావులపాడులోని బేతని విద్యా సంస్థల నందు లిడియా కాలేజ్ ఆఫ్ ఫార్మశి, బేతని విద్యా కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ అధ్యాపకులు, విద్యార్ధులు బుధవారం అంబేద్కర్ వర్దంతి జరుపుకున్నారు.

## రెండు బైకులు ఢీకొట్టిన సంఘటనలో నలుగురికి తీవ్ర గాయాలు

ఆలమూరు :- మండల పరిధి గుమ్మిలేరు వద్ద రెండు బైకులు ఢీకొట్టిన సంఘటనలో నలుగురికి తీవ్ర గాయాలై ఆసుపత్రి పాలయ్యారు. ఇందులో ఒకరి పరిస్థితి విషమంగా వున్నట్లు తెలుస్తోంది. వివరాలలోకి వెళితే మండల కేంద్రం ఆలమూరుకు చెందిన మేకా పురుషోత్తం (అబ్బు), మెండు శ్రీనివాసులు ఇద్దరూ తమ బైకుపై మంగళవారం రాత్రి వ్యక్తిగత పనిమీద మండపేట వెళ్ళి తిరిగి ఆలమూరు ఇంటికి వస్తున్నారు. గుమ్మిలేరు సమీపంలోని రాజరాజేశ్వరి రైసుమిల్లు వద్దకు వచ్చేసరికి ఎదురుగా బైకుపై వస్తున్న కాకినాడ రూరల్ మండలం, కొవ్వాడకు చెందిన పళ్ల వీరబాబు, ఎలుగుబంటి సతీష్‌లు డీకొట్టడంతో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి.

తీవ్రంగా గాయాలతో అపస్మారక స్థితిలో వున్న వీరబాబు, సతీష్‌లను 108 అంబులెన్స్ రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ఆలమూరుకు చెందిన అబ్బు, శ్రీనివాస్‌లను మండపేటలోని ఒక ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు.


GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
VIZAG ...ahead

'e' Procurement Tender Notice No.43/2017-18/EE-IVB/DB, Dt:02-12-2017

| | | |
|---|---|---|
| 01. | Number of Works | : 2 Nos |
| 02. | Value of Works (ECV) | : Rs.16.37 Lakhs |
| 03. | Down Loading Starting Date | : 07-12-2017 @ 11.00 AM |
| 04. | Down Loading Ending Date | : 11-12-2017 @ 3.00 PM |
| 05. | Last date of Bid submission | : 11-12-2017 @ 4.00 PM |
| 06. | Date of Opening of Tender | : 11-12-2017 @ 5.00 PM |

Note: For any other details required in respect of above tender notice, please contact EE-IV(B) before applying for tender schedules and visit vsp @ www.apeprocurement.gov.in.

EE-IVB

స్వచ్ఛ ఆంధ్ర — స్వచ్ఛ విశాఖ

ఇంటింట మరుగుదొడ్డి - బహిరంగ మల విసర్జనకు స్వస్తి


# యువకులు అంబేద్కర్ ఆశయాలతో స్వశక్తిగా ఎదగాలి

### అంబేద్కర్ 62వ వర్ధంతి సందర్భంగా ఇందిరానగర్‌లో ఘననివాళి



పిఠాపురం : బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ 62వ వర్ధంతి సందర్భంగా ఇందిరానగర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అంబేద్కర్ విగ్రహానికి ఇందిరానగర్ గౌరవాధ్యక్షుడు సాకా అప్పారావు ఆధ్వర్యంలో పూలమాలలువేసి నివాళిగా మౌనం పాటించారు. ఈ సంధర్భంగా అప్పారావు మాట్లాడుతూ మద్యం వంటి మత్తుపదార్ధాలకు బానిసలు కాకుండా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా దేశప్రగతికి యువతరం విద్య, ఉద్యోగ ఉపాధి రంగాల్లో స్వశక్తిగా ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో పిఠాపురం టిడిపి ఎస్సీ సెల్ ప్రెసిడెంట్, సెక్రెటరీ అలపు సూరిబాబు, చేట్ల గంగబాబు, 7వ వార్డు ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం, ఇందిరానగర్ గ్రామ సలాది శీకోలు వీరభద్రరావు, ఎలిమెంటరీ స్కూల్ ఛైర్మన్ జర్రే మణికుమార్, ఇసుకపల్లి సత్తిబాబు, పందిరి చల్లారావు, పాలిక మధు, బీజా అర్జునరావు, దడాల ఆంజనేయులు, కాశీ కృష్ణ పాల్గొని అంబేద్కర్‌కు జోహార్లు పలికారు.

మొదటి పేజీ తరువాయి

# నేను ప్రజల పక్షం

పట్ల చిత్తశుద్ధి లేనివారికి 2019లో ఓట్లు అడిగే హక్కు లేదు. నేను భాజపా, తెదేపా, ఇతర ఏ రాజకీయ పార్టీ పక్షం కాదు. నేను ప్రజల పక్షం. డీసీఐ ఉద్యోగులకు నా నైతిక మద్దతు ప్రకటిస్తున్నా. ఉద్యోగుల సమస్యలపై ప్రశ్నించేందుకే విశాఖ వచ్చా. వారి బాధలు పంచుకునేందుకు జనసేన ఉంది.

**ప్రజలే నాకు బంధువులు** మోదీ, చంద్రబాబు నాకు బంధువులు కారు. ప్రజలే నాకు బంధువులు, స్నేహితులు. ప్రజలకు మేలు చేస్తారనే గత ఎన్నికల్లో వారికి మద్దతిచ్చాను గానీ వ్యక్తిగత స్వార్థం కోసం కాదు. నేను ప్రచారం చేస్తే గెలిచిన నేతలు ఇప్పుడు నేనెవరో తెలీదంటున్నారు. అయినా నేను బాధపడను. నేను ఎవరితోనూ గొడవలు పెట్టుకోను. సమస్య శాంతియుతంగా పరిష్కారం అవ్వాలనే కోరుకుంటాను. నాకు భయం లేదు. ధైర్యం ఉంది. సమస్యల నుంచి పారిపోను. బాధ్యతల నుంచి తప్పించుకోను.

**నిర్మాణాత్మక రాజకీయాలకే మద్దతు** డీసీఐ ఉద్యోగులు ఈరోజు రోడ్డెక్కారంటే అది ప్రభుత్వ వైఫల్యమే. వైకాపా అధినేత జగన్ డీసీఐ ఉద్యోగులకు మద్దతు ప్రకటించాలి. ఏదైనా సమస్య గురించి చెబితే నేను ముఖ్యమంత్రి అయ్యాక పరిష్కరిస్తా.. అన్న మాటలు నాకు నచ్చవు. నిర్మాణాత్మక రాజకీయాలు చేసేవారికి నేను మద్దతిస్తా. పదవి లేకపోయినా ప్రజా సమస్యలపై పోరాడటమే నా ధ్యేయం. దెబ్బలు తిన్నవారు ఎదురు తిరిగితే ఎలా ఉంటుందో చూపిస్తా. కేంద్ర ప్రభుత్వం డీసీఐను ప్రైవేటీకరిస్తోంది. ప్రత్యేక హోదాను సాగదీస్తోంది. ఇలాగే కొనసాగితే విశాఖ స్టీల్, ఎయిరిండియాను కూడా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేస్తారు.

**నాది ప్రజల పార్టీ** నాది ప్రజల పార్టీ. ఈ పార్టీకి కులాలు, మతాలు ఉండవు. ప్రజా సమస్యల పరిష్కారమే పార్టీ ధ్యేయం. ప్రజలకు నష్టం కలిగించే ఏ పార్టీకి మద్దతు ఇవ్వను. 2019లో ఎన్నికలు వస్తున్నాయన్న సంగతి ప్రస్తుత ప్రభుత్వాలు మరిచిపోకూడదు. ప్రజలను పట్టించుకోకపోతే వారే తగిన గుణపాఠం చెబుతారు. ప్రజా సమస్యల నుంచి తప్పించుకున్న ప్రతి ప్రజాప్రతినిధి సమాధానం చెప్పాల్సిన సమయం వస్తుంది.

**మోదీకి లేఖ రాశా** డీసీఐ ఉద్యోగుల సమస్యలపై ప్రధాని మోదీకి లేఖ రాశాను. డ్రెడ్జింగ్ కార్పొరేషన్ను ఎందుకు ప్రైవేటీకరించకూడదో వివరించాను. దానికి చెల్లించాల్సిన నిధులు వెంటనే విడుదల చేయాలని లేఖలో కోరాను. సమస్యను పరిష్కరిస్తారా? లేదా? అన్నది వారికే వదిలేస్తున్నా. ఒకవేళ సమస్య పరిష్కరించకపోతే మాత్రం భాజపా ఓటమి విశాఖ నుంచే మొదలవుతుంది. మోదీతో నాకు వ్యక్తిగత విభేదాలు లేవు. నోట్ల రద్దు, జీఎస్టీ వంటి సంస్కరణలపై నా అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పాను. మోదీని నేను ఇప్పటివరకు ఏమీ అడగలేదు. నా తొలి డిమాండ్‌ను నెరవేరుస్తారో లేదో చూడాలి.

**నాకు పదవులొద్దు** పవన్ మాట్లాడుతున్న సమయంలో అభిమానులు సీఎం.. సీఎం అంటూ అరవడంపై పవన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇతరులు చేసే తప్పునే మీరూ చేయకండి. అధికారానికి అనుభవం కావాలి. నేను తలుచుకుంటే ఎక్కడి నుంచైనా పోటీ చేసి గెలవగలను. కానీ నాకు పదవి ముఖ్యం కాదు. ప్రజా సమస్యల పరిష్కారమే ముఖ్యం అని అభిమానులతో అన్నారు.

## మందిరాన్ని ఎన్నికలతో ముడిపెడతారా?

స్పందించారు. 2019 ఎన్నికలతో రామాలయం అంశాన్ని ముడిపెట్టడం ఏమిటని కాంగ్రెస్‌ను నిలిదేశారు. గుజరాత్‌లోని ధంధూకలో బుధవారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ కాంగ్రెస్‌పై విమర్శనాస్త్రాలు సంధించారు. 'నిన్న సుప్రీంకోర్టులో కాంగ్రెస్ ఎంపీ కపిల్ సిబ్బల్ బాబ్రీ మసీదుపై వాదనలు వినిపించారు. ఆయనకు మాట్లాడే హక్కు ఉంది. అయితే కేసు విచారణను 2019కి వాయిదా వేయమని ఆయన చెప్పడం సరైనదేనా? రామ మందిరాన్ని ఎన్నికలకు ఎందుకు ముడిపెడుతున్నారు? ఆ ఆలోచన సక్రమమేనా?' అని మోదీ ప్రశ్నించారు. దేశం గురించి కాంగ్రెస్‌కు ఏమాత్రం పట్టింపులేదని విమర్శించారు. ఎన్నికల నేపథ్యంలో ఓట్లను ప్రభావితం చేసే అవకాశమున్నందున 2019 లోక్‌సభ ఎన్నికల అనంతరం ఈ కేసు విచారణ చేపట్టాలని కపిల్ సిబ్బల్ సుప్రీంకోర్టులో మంగళవారం తన వాదనలు వినిపించారు. ఆయన వాదనపై ఆశ్చర్యం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ కేసును ఎన్నికలతో ముడిపెట్టడం ఏమటని ప్రశ్నించింది. ఆయన వాదనను నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. అయోధ్యలో బాబ్రీ మసీదు విధ్వంసం జరిగి బుధవారంనాటికి 25 ఏళ్లు అవుతోంది.

## విశాఖ సాగర తీరాన యుద్ధ విమాన మ్యూజియం

నిలుస్తుంది.

విశాఖసాగర తీరంలో పర్యాటకులను కట్టి పడేసేలా టియూ-142 యుద్ధ విమాన మ్యూజియం చరిత్రలో నిలిచిపోయేలా రూపొందుతోంది. ఆంధ్రాయూనివర్శిటీ, వుడా సహకారంతో పాటు పర్యాటకశాఖ అందజేస్తున్న రూ.10కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు చేస్తున్న నౌకదళానికి చెందిన ఈ యుద్ధ విమాన మ్యూజియం విశాఖ ప్రజలకు దీపావళి కానుకగా అంకితమిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. తూర్పు నౌకాదళాధిపతి వైస్ అడ్మిరల్ హెచ్‌సిఎస్.బిస్త్ పర్యవేక్షణలో యుద్ధ ప్రాతిపదికన అతి తక్కువ సమయంలో యుద్ధ విమాన మ్యూజియాన్ని తీర్చిదిద్దడం ముదావహం. 29 సం॥రాలు దేశ రక్షణలో సేవలందించి, 30వేల కిలోమీటర్లు ఆకాశయానం చేసి కార్గిల్ యుద్ధంతో పాటు పలు ఆపరేషన్‌లల పరాక్రమం ప్రదర్శించింది. ఈ విమానం గగన తలంలో వున్నప్పుడు సేవలందించిన సిబ్బందే సాగరతీరాన స్థిరంగా వుండే మ్యూజియంగా మారిన తరువాత కూడా సేవలందించడం విశేషం. ఈ మ్యూజియంలో ఏరోబ్రిడ్జ్, లిఫ్టు, సావనీర్‌షాప్, సిమ్యూలేషన్ గేమ్స్ వంటివి పర్యాటకుల కొరకు ఏర్పాటు చేయనున్నారు. విశాఖ సాగరతీరంలో కిల్లర్‌గా గుర్తింపు పొందిన జలాంతర్గామి కురుసుర సబ్‌మెరైన్ మ్యూజియం, వేటాడే హంటర్‌గా పేరొందిన టియూ-142 యుద్ధ విమాన మ్యూజియాన్ని ఎదురెదురుగా ఏర్పాటు చేయడం ప్రపంచ చరిత్రలోనే అరుదైన ఘటనగా భావించవచ్చు. ప్రస్తుతం టియూ-142 యుద్ధ విమాన మ్యూజియానికి ముఖ్యమంత్రి అక్టోబర్‌లో శంకుస్థాపన చేశారు. డిసెంబర్ 7వతేదీన (నేడు) భారత రాష్ట్రపతి రామ్‌నాధ్‌కోవింద్ ప్రారంభిస్తారు. గతంలో సుమారు 50దేశాల యుద్ధ నౌకలు అంతర్జాతీయ నావికా విన్యాసాలను ప్రదర్శించి మన రాష్ట్రపతికి గౌరవంగా సెల్యూట్ చేయడం నావికాదళం గర్వించదగిన విషయం.

# ఏపీలో నిరుద్యోగులకు శుభవార్త

తుది కీ విడుదల తేదీ: ఏప్రిల్ 30 మెరిట్ లిస్ట్ ప్రకటన : మే 5 ప్రొవిజనల్ సెలక్షన్ విడుదల చేసి అభ్యర్థులకు సమాచారం: మే 11న ఎంపికైన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన: మే 14 నుంచి 19 వరకు

### నేనూ మనిషినే..తప్పులు చేస్తా : రాహుల్

తప్పు చేసినా ఇలాగే గుర్తిస్తూ ఉండండి. అది నన్ను నేను మెరుగుపరుచుకోవడానికి దోహదపడుతుంది. లవ్యూ ఆల్ అని రాహుల్ ట్వీట్‌లో పేర్కొన్నారు.

మంగళవారం రాహుల్ ట్విటర్‌లో ఓ ఫొటో పోస్ట్ చేశారు. అందులో 2014 నుంచి 2017 వరకు నిత్యవసర సరకుల ధరలు ఎంత శాతానికి పెరిగాయో వివరించారు. ధరల వివరాలన్నీ సరిగ్గానే ఉన్నాయి కానీ పెరుగుదల శాతం వివరాలు మాత్రం తప్పుగా పేర్కొన్నారు. దాంతో గణితం కూడా రాని రాహుల్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలా అవుతారు అంటూనెటిజన్లు సోషల్‌మీడియాలో కామెంట్లు పెట్టారు.

### పెట్టుబడులకు ఆసక్తి కనబరస్తున్న ఎల్‌జీ సంస్థ

వారిని కోరారు.

అనంతరం ప్రసిద్ధ ఎలక్ట్రానిక్ సంస్థ ఎల్‌జీ ప్రతినిధులతో చంద్రబాబు సమావేశమయ్యారు. ఎల్‌జీ ప్రెసిడెంట్ సూన్ క్వోన్ తమ సంస్థ కార్యకలాపాలను చంద్రబాబుకు వివరించారు. మ్యానుఫ్యాక్చరింగ్, ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్, ఓఎల్ఈడీ, ఎల్ఈడీ, స్కీన్స్ వంటి డిస్‌ప్లే సిస్టమ్ తయారీ రంగంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న ఎల్‌జీ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని సీఎం కోరారు. ఇప్పటివరకు తాము తయారీ రంగంలో కొరియా దాటి ఇతర దేశాలకు పూర్తిస్థాయిలో వెళ్లలేదని, చంద్రబాబు ప్రతిపాదనలు పరిశీలిస్తామని సూన్ తెలిపారు. భారత్‌లో మిగిలిన రాష్ట్రాల కంటే ఏపీకి ఉన్న అనుకూలతలు ఏంటని అడిగి తెలుసుకున్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీ దేశంలోనే నంబర్‌వన్‌గా ఉన్నట్లు చంద్రబాబు వివరించారు. మరో కొరియా కార్ల దిగ్గజం కియా మోటార్స్ ఏపీలో స్థిరపడిన విధానం, ఫాక్స్‌కాన్ తమిళనాడును వదిలి ఏపీకి వచ్చి 13వేల మందికి ఉపాధి కల్పిస్తున్న వైనాన్ని ఎల్జీ ప్రెసిడెంట్‌కు వివచించారు. ఓసారి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి అక్కడున్న వ్యాపార అనుకూలతలను పరిశీలించాలని ముఖ్యమంత్రి చేసిన ప్రతిపాదనకు సూన్ సానుకూలంగా స్పందించారు.

### పాదయాత్రతో సమస్యలన్నీ తెలుసుకున్నా : జగన్

బాగా చొచ్చుకొని వెళ్లాం. ప్రజల కష్టాలను తెలుసుకోగలిగాం. ఎవరూ వెళ్లని పూరి గుడిసెల వద్దకు కూడా నా ఓదార్పు యాత్ర తీసుకువెళ్లింది. పాదయాత్రలో వృద్ధులు కనిపిస్తే మాట్లాడా. ఓదార్పు యాత్ర ప్రజల కష్టాల్ని తెలియజేసింది. పాదయాత్రతో మరో అడుగు ముందుకు వేశాం. ఓదార్పు కంటే పాదయాత్ర చాలా ఇంటెన్స్. పాదయాత్రలో ఎవరైనా నన్ను కలవొచ్చు. నేను కలవొచ్చు. ప్రతి ఒక్కరూ కూడా వచ్చి అర్జీ ఇవ్వడం జరిగింది. ప్రతీవర్గం వాళ్లవాళ్ల సమస్యను నాకు వివరించారు అని అన్నారు.

# ఘనంగా అంబేడ్కర్ 61వవర్ధంతి



విశాఖపట్నం: సమాజంలో అందరికీ సమాన అవకాశాలు గల భారతావని నిర్మాణం కోసం పరితపించిన ప్రపంచ దార్శినికుడు అంబేడ్కర్ అని, ఆయన ఆశయాలకు అనుగుణంగా అట్టడుగు వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందించడమే పాలకులు అంబేడ్కర్‌కు ఇచ్చే నిజమైన నివాళి అని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జె.వి.ప్రభాకర్ అన్నారు. అంబేడ్కర్ 61వ వర్ధంతిని పురస్కరించు కుని బుధవారం నగరంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద డిహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో జరిగిన బహుజన నివాళి కార్యక్రమంలో ప్రభాకర్ మాట్లాడుతూ అంబేడ్కర్ స్మారక కేంద్రాలకు 90కోట్లు విదిల్చి దళితులను ఉద్ధరిస్తు న్నామని గొప్పలు చెప్పడం మాని దేశ సమ్మిళిత అభి వృద్ధిలో బడుగుల వాటా దక్కే పథ ాకాలు అమలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి.వెంకటరావు, పిల్లి వీర్రాజు, మండే సత్యనారాయణ, డా.షారోను రాజు, ఎస్.రాజు తదితరులు పాల్గొన్నారు.

వై.యస్.ఆర్. విద్యార్ధి విభాగం ఆధ్వర్యంలో

# డా॥బి.ఆర్.అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమం



ఆంధ్రాయూనివర్శటీ : వై.యస్.ఆర్. స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆంధ్రాయూనివర్శిటీలో రిజిస్ట్రార్ ఆఫీసు దగ్గర ఉన్న డా॥బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహానికి ముందుగా పూలమాలవేసి వర్ధంతి కార్యక్రమం నిర్వహించుట జరిగింది. అనంతరం వై.యస్.ఆర్. విద్యార్ధి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాంతారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా॥బి.ఆర్. అంబేడ్కర్ అని, ప్రపంచ మేధావని, ఈ రోజు యస్సీ, యస్టీ, బి.సి. మైనార్టీలు ఉన్నత చదువులు చదువుతున్నారంటే అది అంబేడ్కర్‌గారి దయేనని అన్నారు. డా॥బి.ఆర్. అంబేడ్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.

:ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్. స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. కాంతారావు, రాష్ట్ర కార్య దర్శులు బి.మోహన్‌బాబు, టి.సురేష్, యస్.కుమార స్వామి, స్వర్ణ, రమేష్, శంకర్, గణేష్, జగదీష్, జోష్, రంజిత్, రమణ, నాయక్, రాజశేఖర్, లక్ష్మణ్, దొరబాబు, మరియు అధిక సంఖ్యలో విద్యార్ధులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఆలోచనలు అనుసరణీయం

విశాఖపట్నం : దళితుల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన డా॥ అంబేడ్కర్ ఆలోచన విధానాలను నేటి యువత అనుసరించాలని ఆంధ్ర విశ్వ కళా పరిషత్ సివిల్ ఇంజినీరు ఆచార్య యర్రంశెట్టి అబ్బులు పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్.అంబేడ్కర్ 61వ వర్ధంతి సందర్భంగా హరి హర బాల రెల్లి యువజన సంఘం ఆధ్వర్యంలో చినవాల్తేరు రెల్లి వీధిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా యర్రంశెట్టి అబ్బులు మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల వారి హృదయాల్లో ఆశాజ్యోతిగా నిలిచిన అంబేడ్కర్ సేవలను కొనియాడారు. ప్రముఖ దళిత నాయకుడు మల్లిపూడి నాగేశ్వరరావు మాట్లాడుతూ దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై మహాత్మాగాంధీ, నెహ్రూ వంటి వారిపై పోరాటాలు చేసిన మహా నాయకుడు అంబేడ్కర్ అని పేర్కొన్నారు. ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ కార్యదర్శి చెన్నా తిరుమలరావు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో హరి హర బాల రెల్లి యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఇసుకపల్లి వెంకటేశ్వరరావు, గ్రామ కులపెద్ద నీలాపు వెంకటరావు, సంఘ సభ్యులు చెన్నా గణేష్, లక్ష్మణ కుమార్, ఎన్.చిన్నా తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాధశక్తుల దాడులను ఐక్యంగా త్రిప్పికొడదాం

## బాబ్రీమసీద్ కూల్చివేతకు నిరసన దినంలో వక్తలు




విశాఖపట్నం : బిజెపి, ఆర్.ఎస్.ఎస్ మతోన్మాధశక్తులు బాబ్రీమసీద్ కూల్చి 25 సంవత్సరాలు అయిన సందర్భంగా నేడు వామపక్షపార్టీలు, ముస్లిం మత పెద్దలు సరస్వతీపార్కు నుండి ఎల్.ఐ.సి కార్యాలయం, ఆర్టీసి కాంప్లెక్స్ మీదుగా జివిఎంసి గాంధి విగ్రహం వరకు నిరసన ర్యాలీ జరిగింది. అనంతరం గాంధీవిగ్రహం ఆవరణలో సభ జరిగింది. ఈ సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎజె స్టాలిన్ మాట్లాడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్ మతోన్మాదులు బాబ్రీమసీద్ కూల్చి నేటికి 25 సంవత్సరాలు అయినా నేటికీ నింధుతులను శిక్షించకపోవడం దుర్మార్గమన్నారు. బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత ముస్లింలపైన, దళితులపైన దాడులు పెరిగాయన్నారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలలో సైతం ఈ దాడులు తీవ్రమయ్యాయన్నారు. దేశ రక్షణకోసం, దేశ సమైక్యతకోసం వామపక్షాలు, అభ్యుదయవాదులంతా కలిసి ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గో రక్షణ పేరుతో దళితులపై దాడులు పెరిగాయన్నారు. నేడు బాబ్రీ మసీదు కూల్చివేసిన కేసులో ఉన్నవారు మంత్రులుగా నేడు ఉండటం దురదృష్టకరమన్నారు.

సిపిఐ(ఎం) నగర కార్యదర్శి డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ బిజెపి, ఆర్.ఎస్.ఎస్ మూకలు దాడులు విపరీతంగా పెరిగాయన్నారు. బిజెపి పెట్టుబడుదారుల లాభాలుకోసం పెద్దనోట్లరద్దు, జిఎస్‌టి, ప్రణాళిక సంఘం రద్దు వంటి చర్యలు చేపట్టిందన్నారు. విశాఖపట్నంలో బిజెపి ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఉన్నారన్న ధైర్యంతో విశాఖనగరంలో మతోన్మా దులు దాడులకు పాల్పడు తున్నా రన్నారు. ప్రభుత్వరంగాన్ని ప్రైవేటీ కరించడం, కార్మికచట్టాలు పెట్టుబడు దారులకు అనుకూలంగా మార్పులు చేయడం, అసంఘటితరంగ కార్మికు లకు ఉద్యోగభద్రత లేకుండా చేయ డం వంటి చర్యలు చేపడు తున్నది. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలయ్యింది. బిజెపి యొక్క విధానాలను ఐక్యంగా త్రిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎస్.యు.సి.ఐ (సి) జిల్లా నాయకులు ఎస్.గోవింధరాజులు, ఆల్ మసీద్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మహ్మద్ అమర్‌నుల్లా ఖాన్, నూర్‌అక్బర్ తదితరులుపాల్గొన్నారు.

# అయోధ్యలో బాబ్రీమసీదు విధ్వంసాన్ని నిరసిస్తూ రాస్తారోకో

## సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా




సబ్బవరంలో బ్లాక్‌డే సందర్భంగా రాస్తారోకో చేస్తున్న సీపీయం నాయకులు

సబ్బవరం : బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అయోధ్యలో బాబ్రీమసీద్‌ను 1982 సంవత్సరంలో పడగొట్టి నేటికి 25 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా దేశవ్యాప్తంగా సీపీఎం మరియు వామపక్షాలు ఆధ్వర్యంలో బ్లాక్‌డే ని పాటిస్తూ నిరసన కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. అందులో భాగంగా మండల కేంద్రంలోని సబ్బవరం మూడు రోడ్ల కూడలిలో బుధవారం సీపీయం చోడవరం డివిజన్ కన్వీనర్ గండి నాయనబాబు, మండల కన్వీనర్ వి.సత్యవతి ఆధ్వర్యంలో పంచాయితీ కార్మికులతో రాస్తారోకో చేసి నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్యలో బాబ్రీ మసీదులోనే రాముడు పుట్టాడని మసీదును పడగొట్టి అక్కడ రామాలయం కడతామని దేశవ్యాప్తంగా అద్వానీ ఆధ్వర్యంలో రథయాత్ర నిర్వహించి అయోధ్యలో కర సేవకులకు ట్రైనింగ్ ఇచ్చి దేశ వ్యాప్తంగా మతోన్మాదాన్ని రెచ్చగొట్టి అద్వానీ, వాజ్‌పాయ్ తదితరులు బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులు బాబ్రీ మసీదును పడగొట్టారు. నేటికి 25 సంవత్సరాలు అవుతున్న దేశంలో బాబ్రీమసీద్ విధ్వంస ప్రకంపనలు కొనసాగుతూనే వున్నాయని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా మరలా రాజ్యం చేజిక్కించుకోవాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రయత్నిస్తున్నారని డిమాండ్ చేశారు.

ప్రజలందరూ అప్రమత్తంగా వుండి లౌకిక వాదాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడా లని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ ఎస్.అరుణ, ఎం.గౌరీష్, పి.కోటి, కార్మికులు, పంచాయితీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ అశయాలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



అంబేడ్కర్ విగ్రహలకు పూల మాలులు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మాధవధార : అంబేడ్కర్ అశయాలకు ప్రతి ఒక్కరు కృషి చేయ్యాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజక వర్గం సమన్వయకర్తలు సనపల చంద్రమౌళి, సత్తిరామకృష్ణరెడ్డి, పసుపులేటి ఉషాకిరణ్ అన్నారు. బుధవారం అంబేడ్కర్ 61వ వర్ధంతి సందర్భంగా 39వ వార్డు అంబేడ్కర్‌కాలని 1,2,3లో అంబేడ్కర్ విగ్రహలకు పూల మాలులు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యంగం నిర్మించడంలో అంబేడ్కర్ కృషి ఎనలేనిదని అన్నారు. అదేవిదంగా బడుగు, బలహిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు ఎనలేవని అన్నారు. అటువంటి మహా నాయకులు తెలుగుదేశం ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని అన్నారు.

నాయకుల వర్ధంతులు, జయంతులు ప్రభుత్వాలు ఘనంగా చేయ్యాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఇకనుండి నాయకులు వర్ధంతులు, జయంతులు ఘనంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రెయ్యి వెంకటరమణ, శ్రీను, రమేష్‌రెడ్డి, రూపా, 39వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పప్పల సునీత, పైడమ్మ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# సింహగిరీశుని నిత్యాన్నదానప్రసాదంకు రూ.1 లక్ష విరాళం



సింహాచలం : సింహాద్రినాధునికి నిత్యాన్నదాన ప్రసాదంకు విజయవాడకు చెందిన సముద్రాల ప్రసాద్, లక్ష్మీ తమ కుటుంబసభ్యులతో విరాళంగా రూ.1,00,000/- ఆలయ సహాయ ఆర్విివిఎస్సెస్ ప్రసాద్ కు అందించారు. ఆలయ మర్యాదల ప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం, వేదపండితులచే ఆశీర్వచనం చేయించి ప్రసాదాలను అందజేశారు. స్వామివారికి భక్తులు, దాతలు ఏమైనా వస్తువులు, ధన, చెక్కు , డిడి రూపేణా విరాళం ఇచ్చినా సంబందిత అధికారివద్ద తగు రసీదు పొందాలని లేదంటే వారు ఇచ్చినా విరాళాలు స్వామివారికి చెందవు అని ఓప్రకటనలో అధికారులు తెలిపారు. డిపాజిట్ చేసిన మొత్తం నుంచి వచ్చిన వడ్డీతో భక్తులు కోరినరోజు అన్నదానం నిర్వహించటం జరుగుతుంది. దాతలకు ఎటువంటి సమాచారం కావాలన్న 9491000635 నెంబర్ కు సంప్రదించవచ్చు లేదంటే నేరుగా మమ్మల్ని అంటే దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వారిని సంప్రదించగలరని కార్యనిర్వాహణాధికారి కోడూరి అచ్చుత రామచంద్రమోహన్ కోరారు.

# జయప్రదంగా సాగుతున్న వైజాగ్ ఫెస్ట్




## కుటుంబసమేతంగా తరలివస్తున్న ప్రజలు

విశాఖపట్నం : నేడు వైజాగ్‌ఫెస్ట్ 2017 ఆధ్వర్యంలో విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో విలేఖర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సాంస్కృతిక విభాగం నుండి దండు నాగేశ్వరరావు, సాహిత్యవేదిక నుండి ఎ.వి.రమణరావు, సైన్సు అండ్ టెక్ విభాగ వేదిక నుండి చిలకామూర్తి, బుక్‌ఫెస్టివల్ నుండి బి.శ్రీనివాసరావులు పాల్గొన్నారు. వైజాగ్‌ఫెస్ట్ గత 5రోజుల నుండి జయప్రదంగా నిర్వహించబడుతోంది. నేటి వరకు లక్షమందికిపైగా ప్రజలు దీన్ని తిలకించారు. ప్రతిరోజు సాంస్కృతిక ప్రదర్శనలు, సైన్సు ప్రాజెక్టులు, షార్ట్‌ఫిల్మ్ ప్రదర్శనలు నిర్వహించబడుతున్నాయి. నేటి వరకు 125 కళాబృందాలు 1000 మందికి పైగా కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వందకు పైగా బుక్‌స్టాల్స్ విశేషంగా ప్రజలను ఆకర్షిస్తున్నాయి. అబ్దుల్‌కలాం సైన్సు ఎగ్జిబిషన్‌లో ప్రతిరోజూ 100 కు పైగా సైన్సు ప్రాజెక్టులు ప్రదర్శించబడుతున్నాయి. ఈ వేదిక నుండి ప్రతిరోజూ 'మీట్ ద సైంటిస్ట్', మేజిక్‌షోలు, విద్యార్ధులతో ముఖాముఖి వంటి బహుముఖ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. గురజాడ సాహిత్యవేదిక నుండి వివిధ అంశాలపై నిష్ణాతులైన ప్రముఖలతో చర్చాగోష్టిలు జరుగుతున్నాయి. దీనిలో ప్రముఖ సాహితీవేత్తలు రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి, నల్లి ధర్మారావు, మేడిపల్లి రవికుమార్, చందు సుబ్బారావులు పాల్గొన్నారు. ప్రతిరోజూ కనీసం 15మంది కవులు తమ కవితలను వినిపిస్తున్నారు. డిసెంబరు 10వ తేదిన కధలు, కవితల పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం జరుగుతుంది. గంటా శ్రీనివాసరావు, ఆంధ్రాయూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ ఆచార్య జి.నాగేశ్వరరావు, రిజిస్ట్రార్ శ్రీ వి.ఉమామహేశ్వరరావు, ప్రభుత్వ అధికారులు జివిఎంసి కమీషనర్ హరినారాయణ్, డిప్యుటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ టి.రవికుమార్ మూర్తి, పోర్టు ట్రస్టు ఛైర్మెన్ ఎం.టి. కృష్ణబాబు, ఐఎఎస్, డిప్యుటీ ట్రాన్స్‌పోర్టు కమీషనర్ వెంకటేశ్వరరావు, విజ్ఞాన్ విద్యాసంస్థల ఛైర్మెన్ రత్తయ్య, సినీ ప్రముఖులు సుద్దాల అశోకతేజ, సి.ఉమామహేశ్వరరావు, తమ్మారెడ్డి భరధ్వాజ, స్టార్‌మేకర్ సత్యానంద్, ప్రముఖ జానపద కళాకారుడు వంగపండు ప్రసాదరావు వంటి వారు ఫెస్ట్‌లో ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. డిసెంబరు 10వ తేదీ వరకు మరింత ఆకర్షణీయంగా నిరాఘాటంగా దీన్ని నిర్వహించాలని వైజాగ్ ఫెస్ట్ కమిటీ నిర్ణయించింది. జిల్లా కలెక్టర్, కమీషనర్ ఆఫ్ పోలీస్, స్టీల్‌ప్లాంట్ సిఎండి, జిసిసి ఎండి, ఉడా వైస్‌ఛైర్మెన్ వంటి ప్రభుత్వ అధికారులు దీనికి హాజరు కాబోతున్నారు. సినీరంగ ప్రముఖులు శ్రీయుతులు గోరేటి వెంకన్న, ఎల్.బి.శ్రీరామ్, ఆర్.పి.పట్నాయిక్, మాదాల రవి, దర్శికులు బాబ్జి వంటివారు విచ్చేయుచున్నారు. ప్రజల సౌకర్యార్ధం వైజాగ్‌ఫెస్ట్‌ను రెండవ శనివారం, ఆదివారాలైన డిసెంబరు 9, 10 తేదీలలో ఉదయం 11 గంటల నుండే తెరవాలని నిర్వహణ కమిటీ భావించింది. ఈ రెండు రోజులు 11 గంట నుండి రాత్రి 9 గంటల వరకు ఫెస్ట్ నిర్వహించబడుతుంది. విజ్ఞానాన్ని, వినోదాన్ని అందించే ఇన్ని కార్యక్రమాలు ఒకే వేదిక నుండి జరగడం వైజాగ్‌ఫెస్ట్ యొక్క ప్రత్యేకత. ఈ అవకాశాన్ని విశాఖనగర ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని, కుటుంబసమేతంగా తరలివచ్చి వైజాగ్‌ఫెస్ట్‌ను సందర్శించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము.

# క్రీడలలో రాణిస్తే ఉన్నతస్థాయికి...

## ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ



అచ్యుతాపురం: క్రీడలలో రాణిస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చునని ఎస్పీ రాహుల్ దేవ్‌శర్మ అన్నారు. బుధవారం మండలంలోని నునపర్తి గ్రామంలో నిర్మించిన బాల్ బ్యాడ్మిం టన్ కోర్టు, వాటర్ ప్లాంటన్ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు వలన మానసిక ఉల్లాసం, ఆరోగ్యంగా ఉంటామన్నారు. క్రీడల ద్వారా ప్రభుత్వ ఉద్యో గాలు కూడా వస్తాయన్నారు. అనంతరం ఏపి ఐఐసి కార్యాల యంలో ఆయన సెజ్‌లో గల పరిశ్రమల ప్రతినిధులతో సమావేశమయ్యారు. పరిశ్రమలలో, కార్మికులకు ప్రమాదాల నివారణకు, ప్రమాదాలు సంభవించినప్పుడు ఎటువంటి చర్యలు తీసుకుంటు న్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ ఐశ్వర్య రస్తోగి, సీఐ విజయనాథ్, ఎస్ఐ ధీనబందు, పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# విజయభాను సంపాదకీయం

## అభివృద్ధికి రాచ'బాట'లు

ప్రజల మెరుగైన జీవనంలో రవాణా సదుపాయాలది కీలక స్థానం. ఆధునికాభివృద్ధికి రవాణా వ్యవస్థను, అందులో రోడ్డు సదుపాయాన్ని ప్రామాణికంగా చూస్తారు. ఈ నేపథ్యంలోంచే తెలంగాణ రాష్ట్రం కూడా రహదారుల విస్తరణకు పెద్దపీట వేస్తున్నది. రోడ్డు అభివృద్ధి సంస్థ (ఆర్డీసీ) ద్వారా రాష్ట్రంలో450 కోట్లతో రహదారుల నిర్మాణానికి పూనుకున్నది. అలాగే రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలవారీగా అవసరాల ప్రాధాన్యక్రమంలో రోడ్ల నిర్మాణం చేపట్టడానికి సమాయత్తమవుతున్నది. దీనికిగాను ఆయా జిల్లాల్లో రోడ్ల నిర్మాణం కోసం ఒక్కో మంత్రికి 30 కోట్ల రూపాయలను కేటాయిస్తున్నది. ఈ విధంగా ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయటం ద్వారా ఆయా ప్రాంతాల అవసరాలు, ప్రాధాన్యక్రమాలననుసరించి రోడ్ల నిర్మాణం జరుగుతుంది. ఏదో మొక్కుబడికి నిధులు ఖర్చు చేశామన్నట్టు గాకుండా ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకొని నిర్మాణాలు చేపడుతారు. దీంతో గ్రామాలు, నగరాలకు మధ్య దూరం తగ్గటమే కాదు, అంతరం కూడా మటు మాయమవుతుంది. స్వాతంత్ర్యానంతరం ఉమ్మడి రాష్ట్రం లో రోడ్డు రవాణా వ్యవస్థను విస్తృత పరిచేందుకు ప్రయత్నాలు జరిగినా ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరుగలేదు. అలాగే పట్టణాలు, నగరాల్లో రోడ్ల నిర్మాణానికి ఇచ్చిన ప్రాముఖ్యం గ్రామీణ ప్రాంతాల్లో ఇవ్వలేదు. దీంతో ఈ డబ్బై ఏండ్లలో ఇప్పటికీ రోడ్డు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్న గ్రామాలున్నాయన్నది చేదు నిజం.


అభివృద్ధికి సంకేతంగా రహదారులను పరిగణిస్తూ రోడ్ల నిర్మాణానికి ఆది నుంచీ అధిక ప్రాధాన్యమిస్తున్నారు. 1947-69 మధ్య జాతీయ రహదారులు 24వేల కిలోమీటర్లు మాత్ర మే ఉంటే, అవి 2014నాటికి 92,851 కిలోమీటర్లకు చేరుకున్నది. మోదీ నేతృత్వంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్డు రవాణా వ్యవస్థ అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నది. దీనిలో భాగంగానే కేంద్రప్రభుత్వం భారత్ మాల పేరుతో దేశవ్యాప్తంగా రోడ్డు రవాణా వ్యవస్థను విస్తృత పర్చటం, అభివృద్ధి చేయటానికి పూనుకున్నది.

ఈ పథకం తొలి దశలో భాగంగా 20 వేల కిలోమీటర్ల పొడవునా ఆధునిక రహదారులను, 14వేల కిలోమీటర్ల పొడవున ఉపమార్గాలను నిర్మించేందుకు తలపెట్టింది. మొత్తం మీద దేశ వ్యాప్తంగా 51వేల కిలోమీటర్ల రోడ్లు నిర్మించాలన్నది నిర్దేశిత లక్ష్యం. రోజుకు 22 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం సాగుతున్నది. కానీ ఆశించిన లక్ష్యం మాత్రం రోజుకు 41 కిలోమీటర్ల రోడ్డు నిర్మించడం. ఏదేమైనా ఆధునికాభివృద్ధిలో రహదారులకు ఉన్న ప్రాధాన్యాన్ని గుర్తించిన కేంద్రం రోడ్లను యుద్ధ ప్రాతిపదికన నిర్మించేందుకు పూనుకున్నది. 2022 నాటికి భారత్‌మాలను పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో ఉన్నది. ఇందుకు నిధుల కొరత వేధిస్తున్నా, ఏటా రెండు లక్షల కోట్ల రూపాయల మేర ఖర్చు చేయాల్సి ఉన్నది. దేశంలో ప్రస్తుతం 96,260.72 కిలోమీటర్ల మేరకు జాతీయ రహదారులు ఉన్నాయి. అయితే మొత్తం రహదారుల పొడవులో ఇవి 1.7శాతం మాత్రమే. కానీ దేశ వ్యాప్తంగా 40 శాతానికి పైగా రవాణా ఈ రహదారుల మీదుగానే జరుగుతున్నది. దీన్నిబట్టి ఆధునికాభివృద్ధిలో రోడ్డురవాణాకున్న ప్రాముఖ్యాన్ని అర్థం చేసుకోవచ్చు. ఉమ్మడి రాష్ట్రంలో వివక్ష, విస్మరణలు, అణచివేతలను అనుభవించిన తెలంగాణ సుదీర్ఘ ఉద్యమం వల్ల విముక్తి సాధించింది. రాష్ట్రం ఏర్పడి బం గారు తెలంగాణ నిర్మాణం దిశగా వడి వడిగా అడుగులు పడుతున్న వేళ రోడ్డు రవాణా వ్యవస్థ విస్తరణ, అభివృద్ధికి అత్యంత ప్రాముఖ్యం ఏర్పడింది. ఈ క్రమంలోనే అన్ని విధాలుగా రవాణా వ్యవస్థను పెంపొందించటం కోసం తెలంగాణ ప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకుపోతున్నది. రోడ్డు నిర్మాణాలతో పాటు రైలు, ఆకాశ, జలమార్గాల వైపు దృష్టి సారించింది.

తెలంగాణలో రోడ్డు మార్గాల అభివృద్ధి, విస్తరణకు తప్పితే వాయు మార్గాలకు అవకాశాలు చాలా తక్కువ ఉన్నాయి. ఎందుకంటే వాయు మార్గాల విస్తరణలో భాగంగా విమానాలు నడుపాలంటే కనీస దూరం 600 కిలోమీటర్లు ఉండాలి. కాబట్టి విమానయాన విస్తరణకు పోకుండా ఉన్నవాటినే ఆధునీకరించడానికి ప్రాధాన్యమిస్తున్నది. వరంగల్ విమానాశ్రయాన్ని పునరుజ్జీవింపజేసే దిశగా ఆలోచిస్తున్నది. సరిగ్గా ఈ సందర్భంలోనే కేంద్ర ప్రభుత్వం రూపొందించిన జల రవాణాబిల్లు-2015లో 101 నూతన జలమార్గాలను గుర్తించటం జరిగింది. కేంద్రం గుర్తించిన కొత్త జలమార్గాల్లో గోదావరి నదిపై జలమార్గం కూడా ఉండటం హర్షణీయం. ఈ మార్గం తెలంగాణ మణిహారంగా చెప్పుకోవచ్చు. గోదావరిపై కాళేశ్వరం నుంచి భద్రాచలం వరకు జల మార్గానికి కేంద్రం సుముఖత వ్యక్తం చేయటం ముదావహం. దీంతో పాటు రెండు డ్రై పోర్టులు కూడా రానున్నాయి. వీటితో సరుకుల రవాణాలో వేగం పెరుగుతుంది, వ్యయం తగ్గుతుంది. ఈ రవాణా వ్యవస్థలు తెలంగాణ అభివృద్ధికి రాచబాటలుగా చెప్పుకోవచ్చు.

## ఈ నెలాఖరు నాటికి కోర్టు భవనం పూర్తి చేయాలి

### రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి అయ్యన్నపాత్రుడు



కోర్టు భవనాలను పరిశీలిస్తున్న మంత్రి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం : నర్సీపట్నంలో నూతనంగా నిర్మిస్తున్న కోర్టు భవనాన్ని ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అధికారులను ఆదేశించారు. రూ.3.5కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న కోర్టు భవనాన్ని బుధవారం ఆయన సందర్శించారు. భవన నిర్మాణం అంతటిని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కోర్టు ఆవరణ లోని అంతర్గత రహదారు లకు ప్రతిపాదనలు తయారు చేసి ఇవ్వాలన్నారు. ఆవరణలో వర్షాలకు నీరు నిల్వ ఉండకుండా కాలువలు, భవనం చుట్టు కాంపౌండ్ వాల్ నిర్మించాలన్నారు. అలాగే ప్రహరీ గోడ చుట్టు మొక్కలు వేయాలని సూచించారు. కుడి ఎడమ బ్లాక్‌ల మధ్య ఖాళీగా ఉన్న ప్రదేశంలో నీరు నిల్వ ఉండకుండా నీరు కాలువలోనికి చేరే విధంగా చేయాలన్నారు. కోర్టు మధ్యలో ఖాళీగా ఉన్న ప్రాంతాన్ని కూడా గ్రినరీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, నర్సీపట్నం ఎంపిపి సుకల రమణమ్మ, ఎంపిపిలు సన్యాసిదేముడు, రోడ్లు భవనాల శాఖా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.వేణు గోపాలరావు, అసిస్టెంట్ ఇంజనీర్ ఆర్ఎస్ఎన్.మూర్తి, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళి

దేవరాపల్లి : కుల వ్యవస్థ నిర్మూలనతోనే అంబేద్కర్ కు నిజమైన నివాళి అని కేవీపీస్ జిల్లా నాయకులు కాటపల్లి అప్పారావు అన్నారు .రాజ్యాంగ నిర్మాత ,భారత్ రత్న డా అంబేద్కర్ 61 వ వర్ధంతి కార్యక్రమం బుధవారం దేవరాపల్లి లో జరిగింది .స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు . ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కు ప్రతి ఒక్కరు కృషి చేయలన్నారు. అక్షరాన్ని పదునైన ఆయుధంగా మలిచి ,జ్ఞానాన్ని ప్రపంచ ఎల్లలు దాటించిన మహోన్నత మూర్తి అంబేద్కరే అన్నారు .అందరికి హక్కులు కల్పించిన ఆయనను ఒక్క వర్గం నాయకుడిగా చూడడం బాధాకరమన్నారు, అంబేద్కర్ కు పూలమాలలు వేసినవారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న , సమాచార హక్కు చట్టం మండల కన్వెనర్ కె వి రమణ ,గిరిజన సంఘము నాయకులు చెరుకు రాజు ,రెల్లి సంఘము నాయకులు బంగారు రాజు ,దళిత సంఘ నాయకులు కాటపల్లి దేముడు, సన్యాశిరావు ,కొండలరాజు, చింతాలు, కొండలరావు .నాగభూషణం .శ్రీను .పోటీల అప్పారావు తదితరులు ఉన్నారు .

## చంద్రన్న బీమా అందజేత

పరవాడ-మండలం లోని పి.బోనంగి గ్రామానికి చెందిన మొల్లేటి నూకరాజు ఇటీవల మృతి చెందారు .ప్రభుత్వ ఎన్టీఆర్ చంద్రన్న బీమా పథకం కింద తక్షణ సాయం రూ.5వేలు అదే రోజున అందజేశారు. మిగతా రూ4.95లక్షల సంబంధించిన చెక్కు మృతి భార్య సత్యవతికి బుధవారం వెన్నలపాలెం లో పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారయణ మూర్తి చేతుల మీదగా అందజేసారు.ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ చంద్రన్న బీమా -పేద ప్రజల పాలిట దీమా అని అన్నారు. కావున ప్రజలందరు చంద్రన్న బీమా పథకం లో చేరాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు జెడ్పీటీసీ పైల జగన్నాధరావు, నీలబాబు, గొర్లివానిపాలెం ఎంపిటిసి గొర్లె శ్రీనువాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల విముక్తి ప్రధాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి




కొయ్యూరు అంబేద్కర్ విగ్రహావిష్కరణలు బహిరంగ సభలో మాట్లాడుతున్న సత్యనారాయణ

కొయ్యూరు : అణగారిన వర్గాల విముక్తి ప్రధాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. విగ్రహావిష్కరణ అనంతరం కామ్రేడ్ దివంగత మాజీ ఎంపిపి బడుగు రామరాజ్యం ప్రాంగణం వేదికలో బడుగు రమేష్‌బాబు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా సత్య నారాయణమూర్తి మాట్లాడుతూ బ్రిటిష్ లైబ్రరీలో ఉన్నా పుస్తకాల్ని చదివిన వారిలో కార్ల్‌మార్క్స్, అంబేద్కర్లే ఉన్నారన్నారు. ప్రపంచ మేధావిగా అంబేద్కర్ గుర్తింపు



పొందాడన్నారు. మానవ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు కారణాలను గుర్తించి అందరిని సమాన అవకాశాలు హక్కులు కల్పించాలని కోరారు. హక్కులు నిరాకరించబడిన వారికి అండగా ఉండి అగ్రవర్ణ ఆదిపత్య భావజాలానికి వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తెచ్చిన వారిలో ప్రధముడు అన్నారు. మహిళలు తీవ్ర వివక్షకు గురవుతున్నారని గుర్తించి వారి కోసం న్యాయశాఖ మంత్రిగా రాజీనామా చేసి పోరాటం చేశారన్నారు. అనంతరం విగ్రహ ప్రధాత విశాఖజిల్లా కోర్టు సీనియర్ న్యాయవాది బైపా అరుణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే లకే రాజారావు, ఎంపిడిఒ టి.ఇమ్మానుయేలు, తహసీల్దార్ రమాదేవి, సిఐ ఉదయ్‌కుమార్, సర్పంచ్ గోకిరి కృష్ణకుమారి, డిహెచ్‌పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.అప్పలరాజు తదితరులు పాల్గని ప్రసంగించారు. వీరికి శాలువాలతో విగ్రహావిష్కరణ కమిటీ ఘన సత్కారాలు చేశాయి. కేజీబివి విద్యార్థినిలు నృత్య రూపకాలు చేశారు. ప్రముఖ న్యాయవాది బైపా అరుణ్‌కుమార్ విగ్రహా విష్కరణ చేశారు. సభ అంబేద్కర్ నామస్మరణతో మారుమ్రోగింది.

# కవి సమయం

## వ్యాసుడు వర్ణించిన వేద క్రమము

ఆ కృష్ణ ద్వైపాయనుడు ఆ వేదరాశిని భాగ్య, సామ, అధర్వములని నాలుగు భాగాలు చేశాడు. ఆ నాలుగు వేదాలను క్రమంలో పైలుడు, వైశంపాయనుడు, జైమిని, సమంతుడు అనే శిష్యులకు ఉపదేశించాడు. పైల మహర్షి ఋగ్వేదములో అనంతమైన ఋక్కులు ఉండడం వలన దానిని బ్రవ్వృచశాఖ అని కూడా అంటారు. పైలుడు ఋగ్వేదాన్ని ఇంద్ర ప్రమితికి, భాష్కలునకు ఉపదేశించాడు. భాష్కల్యుడు ఆ సంహోతను నాలుగు విధాలు చేసి బోధ్యుడు, యాలువల్యుడు, పరాశరుడు, అగ్నిమిత్రుడు అనే వారిని, ఇంద్రప్రమితి తన సంహోతను, మాండుకేయునకు మాండుకేయుడు, దేవమిత్రునకు, అతనికి సౌభరి మొ॥గు తన శిష్యులకు ఉపదేశించాడు. శౌభరి కొడుకైన శాలీయుడు, వాత్సుడు, గోముఖుడు, శిశురుడు అనే శిష్యులకుపదేశించాడు. వారు జాతుకర్ణికి ఉపదేశించగా అతడు బలాకుడు, పైంగుడు, వైతాళికుడు, విరజుడు అనే వారికి ఉపదేశిస్తే, భాష్కలుని పుత్రుడు భాష్కలి, వాలఖిల్యం అనే తన సంహోతను బాలాయనిని, గార్గ్యుడు, కాసారుడు అనే వారికి చెప్పాడు. యీ రీతిగా బ్రవ్వృచ సంహోతను పైన చెప్పిన బ్రహ్మర్షులందరు నిలిపి ఉంటారు.

..సశేషం...

...కవితా రచన
స్వామి అప్పాజి భగవాన్
సెల్ నెం: 98486 44336

# పంచాంగం

| మాసం : మార్గశిర; తిథి :చవితి మ.12.58; పుష్యమి రా.2.08; ఉ.వ.11.07ల 12.37. | గురువారం 07-12-2017 |
|---|---|

**మేషం** : విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మర మ్మతులకు అనుకూలం.మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **మిథునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెం టేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కార మవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతు లకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యో గస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవిత భాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమి కుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంత మంది మీ నుంచి ధనం లేక ఇతరత్రా సహాయం ఆర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అను కూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థల లోని వారికి ఊహించని సమస్య లెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావల సిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధా లుగా ఉంటాయి. **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతు లకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది.


# సాయిబాబా చిన్న కథలు



## దేవుడే దిక్కు

ఆ అబ్బాయి "ఆ దేవుడు అసలు ఎక్కడ ఉంటాడో చెప్పమ్మా! అతని కాళ్లు పట్టుకొని, బ్రతిమాలి డబ్బులు తెస్తాను" అన్నాడు అమాయకంగా, తల్లి నిట్టూరుస్తూ "అందరికీ దిక్కు వైకుంఠంలో ఉండే నారాయణుడే" అన్నది. ఆ అబ్బాయి తన జేబు తడుముకుంటూ పోస్టాఫీసుకు పరుగెత్తుకుంటూ వెళ్లాడు. జేబులో సరిగ్గా పోస్టు కార్డుకు సరిపోయేటంత డబ్బులు ఉన్నాయి. ఒక కార్డు కొని తన ప్రార్థన రాసి, 'టు, శ్రీమన్నారాయణ, వైకుంఠం' అని అడ్రసు రాసి పోస్టుబాక్స్ వద్దకు వెళ్లాడు. పోస్టు బాక్స్ ఒక ఎత్తయిన స్తంభానికి కట్టి ఉంది. కార్డు బాక్సులో వెయ్యాలంటే ఆ అబ్బాయికి అంక ఎత్తు అందలేదు. ఎగిరి ఎగిరి బాక్సులో ఆ ఉత్తరం వేయాలని ప్రయత్నిస్తున్నాడు. పోస్టు మాస్టరు కిటికీలోనుండి ఆ అబ్బాయి అవస్థను గమనించాడు. బయటకు వచ్చి, "ఆ కార్డు నాకు ఇవ్వు. నేను బాక్సులో వేస్తాను" అన్నాడు. ఆ అబ్బాయి "ఈ ఉత్తరం చాలా అర్జంటుగా చేరాలి సార్, నేను పరీక్ష ఫీజు కట్టడానికి డబ్బులు రావాలి సార్! ఈ ఉత్తరం తొందరగా చేరే మార్గం చూడండి సార్". అని ప్రార్థించాడు. పోస్టు మాస్టర్ కార్డుపైన అడ్రసు చదివాడు. పోస్టు మాస్టరు "నాయనా! ఈ అడ్రసు నీకెవరిచ్చారు?" అని అడిగాడు. "మా అమ్మ సార్, నాకు చదువుకోవాలని చాలా ఆశ. మా వద్ద డబ్బు లేదు. ఈ నారాయణగారు చాలా డబ్బు గలవాడట సార్. దిక్కు లేని వారికి సహాయం చేస్తాడట. అని మా అమ్మ చెప్పిందండి" అని ఆ అబ్బాయి సమాధానం చెప్పాడు. పోస్టు మాస్టర్ హృదయం ద్రవించిపోయింది. "ఆహా! ఈ పిల్లవాడు ఎంతటి నిర్మల హృదయుడు. తల్లి మాటలపై ఎంత విశ్వాసం" అని తనలో తాను అనుకుంటూ, "నాయనా! ఈ ఉత్తరం అర్జంటుగా చేరే మార్గం నేను చూస్తాను. నీవు ఎల్లుండి ఉదయం 9 గంటలకు ఇక్కడకు రా! నీ డబ్బు తప్పకుండా వస్తుంది" అని అన్నాడు. ఆ అబ్బాయి పట్టలేని ఆనందంతో ఇంటికి తిరిగి వెళ్లి "అమ్మా! నేను ఫీజు కట్టేస్తాను. పరీక్ష రాసేస్తాను" అన్నాడు తల్లితో, తల్లి ఏమీ అనలేక నవ్వి ఊరుకుంది. ఆ రెండు రాత్రులు ఆ అబ్బాయి ఎట్లా గడిపాడో! పోస్టు మాస్టరు చెప్పిన ప్రకారం మూడో రోజు ఉదయం 9 గంటలకు పోస్టాఫీసుకు బయలుదేరి వెళ్లాడు. వెళ్లి పోస్టుమాస్టరుతో "సార్! నేను 10 గంటలకు ఫీజు కట్టాలి. అక్కడి నుంచి ఏమైనా డబ్బు వచ్చిందా!" అని ఆ అబ్బాయి అడిగాడు. పోస్టువ ాస్టారు "వచ్చింది నాయనా! ఇదిగో కవరు!.." అని ఒక కవరును ఆ అబ్బాయికి అందించాడు. ఆ కవరును పట్టుకుని ఇంటికి పరుగెత్తుకుని వెళ్లి "అమ్మా! డబ్బు వచ్చింది!" అని ఆ కవరును తల్లికి అందించాడు. తల్లి కవరులో గల 50 రూపాయల డబ్బును చూచింది. ఆమెకు ఆశ్చర్యం, భయం కలిగాయి. వీనికి ఈ డబ్బు ఎలా వచ్చింది. దొంగిలించాడా? ఎవరినైనా అర్థించాడా? గుట్టుగా జీవిస్తున్న నాడు వీని మూలంగా ఎంత అప్రతిష్ట! అని ఆలోచించసాగింది. కొంతసేపటికి కోపంగా "ఎవరు నీకు ఈ డబ్బు ఇచ్చారో వానిదగ్గరకు నన్ను తీసుకుని పోరా!" అని కుమారుని చెయ్యి పట్టుకుని బయలుదేరింది.

# సంకీర్తన



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# 9న శ్రీ జగన్నాథస్వామి వారి రథయాత్ర

విశాఖపట్నం : ఇస్కాన్ విశాఖ నగర శాఖ అధ్వర్యంలో డిసెంబర్ 9వ తేదీన శనివారం సాయంత్రం 4 గంటలకు గోపాల పట్నం పెట్రోల్ బంక్ జంక్షన్‌లో లోకకళ్యాణార్థం శ్రీ జగన్నాథ స్వామి వారి రథయాత్రను మంగళధ్వని, వేదమంత్ర పఠనం, హరేకృష్ణ మహామంత్ర సంకీర్తనలతో అత్యంత వైభవంగా నిర్వహిం చదలచినాము. శ్రీ జగన్నాథస్వామి వారి రథయాత్ర గోపాలపట్నం పెట్రోల్ బంక్ మెయిన్ రోడ్డు దరి ప్రారంభమై ఎన్.ఎ.డి. కొత్త రోడ్డు వద్ద ముగుస్తుంది. కావున ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు గాజువాక ప్రాంతంలో గల సేవా సంస్థల ప్రతినిధులు, వివిధ ఆలయాల ప్రతినిధులు యావన్మంది శ్రీ జగన్నాథస్వామి వారి రథయాత్రలో పాల్గొని స్వామి వారి కరుణా కటాక్షములు పొందమని కోరుచున్నాము.

## బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ అంబేడ్కర్ చేసిన సేవలు ఎనలేనివి


అంబేడ్కర్ విగ్రహనికి పూల మాలలు వేస్తున్న పాండురంగారావు

మాధవధార : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ అంబేడ్కర్ చేసిన సేవాలు ఎనలేని వని నగర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి సనపల పాండురంగారావు అన్నారు. డాక్టర్ బిఆర్.అంబేడ్కర్ 61వ వర్ధంతి సందర్భంగా 39వ వార్డు బిర్లా కూడలి వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహనికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పేద ప్రజల అభ్యున్నతి ఆయన కృ‘షి చేసారని అన్నారు. రాజ్యాంగాన్ని ప్రవేశ పెట్టి ఎంతో మందికి లబ్ధి చేకూర్చరని అన్నారు అయన అశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత కార్యదర్శి మూల రాము, అర్గెనైజింగ్ కార్యదర్శి పేడాడ సత్యనారాయణ, వార్డు నాయకులు అన్నెపు పరమేశ్వరరావు, బిజెపి నాయకులు చౌధరి కళ్యాణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జాతిని జాగృతి పరచిన భాస్కరుడు అంబేడ్కర్

సింహాచలం : గ్రేటర్ విశాఖ 72వ వార్డ్ లో బాబా సాహెబ్ అంబేడ్కర్ 61వ వర్ధంతి అడవివరం కో-ఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు కర్రీ అప్పలస్వామి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 26 సంవత్సరాల పయనంలో వాస్తవానికి సగం కాలం మాత్రమే ఆయన జీవించి ఉన్నారు. ఆ జీవిత కాలంలోనూ ఆయన సాగించిన ప్రయాణం ఏమంత సులువైనదేం కాదు. తన భావాలను వ్యతిరేకించిన గాంధీతో ఆయన పోరాడాల్సి వచ్చింది. కానీ, న్యాయం పట్ల అంబేడ్కర్ భావనే నిజమైన న్యాయమని అందరూ గ్రహిస్తున్నారు. జాతివివక్షత, బానిసత్వం అంటే ఏమిటో ఆయనకు కొలంబియా విశ్వవిద్యాలయం, న్యూయార్క్ 1913లో అర్థం చేయించాయి. వలసవాదం అంటే ఏమిటో లండన్ నగరం ఆయనకు నేర్పిందన్నారు. బాల్యంలోనే అడుగడుగునా బాధలు, అవమానాలకు గురై బీద్రికాన్ని ఎదుర్కొంటూ..స్వయంకృషితో , స్వీయ ప్రిభ్తో స్వతంత్ర భారతదేశంలో కేంద్రమంత్రి పదవిని అలంకరించిన మహామనిషి రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేడ్కర్ అని అన్నారు. కులతత్వం, అణచివేత అంటే ఏమిటో భారత సమాజం ఆయనకు తెలియజెప్పింది. దళిత విముక్తి విషయంలో కాస్త నిదానంగా వ్యవహరించవలసిందిగా గాంధీ అంబేడ్కర్‌కు సూచిం చారు. మహిళా విముక్తి విషయంలో కాస్త వేచి ఉండాలని నెహ్రూ చెప్పారు. కాని అంబేడ్కర్ దృష్టిలో విముక్తి అనేది వేచి ఉండే విష యం కాదు.

అందుకే ఆయన రూపొందించిన భారత రాజ్యాంగం నేడు ప్రజలకు జీవించే హక్కును, ఆహార హక్కును, విద్యా హక్కును, పని హక్కును తదితర హక్కులను న్యాయస్థానాలు దఖలుపర్చేలా చేసిందని స్వామి గుర్తు చేశారు. ఆయన వెంట బ్యాంక్ డైరెక్టర్ల బృందం ఉన్నారు.

### సింహాద్రిపై ఘనంగా ప్రారంభమైన

# 32 రోజుల నృసింహదీక్షా మాలధారణ



సింహాచలం: సింహగిరీశుని 32 రోజుల నృసింహ దీక్షా మాలధారణ బుధవారం సింహాద్రిపై ప్రారంభం అయ్యింది . మండల దీక్షలను సింహగిరిపైన నృసింహ మండపంలో ఆలయ ప్రధాన అర్చకస్వాములు గొడవర్తి గోపాలకృష్ణ, శ్రీనివాసాచార్యులు భక్తులకు మాలధారణ ప్రారంభించటం జరిగింది. దీక్షలు విరమణ రోజున అంటే 2018 జనవరి 8న నృసింహహోమం, మహా పూర్ణాహుతి, శాంతి కల్యాణంతో దీక్షలు పరిపూర్ణం చేయనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.దీక్షలు ఆచరించే భక్తులు బ్రహ్మముహూర్తంలో నిద్రలేవాలని, నదిలోకాని, తటాకంలో కాని, బావి నీటిలో కాని స్నానమా చరించాలని, నుదుటిన తిరునామం ధరించాలని, చందనం రంగు వస్త్రాలు వేసుకోవాలని, బ్రహ్మచర్యం పాటించాలని, ప్రాతఃకాలంలోను, సాయంత్రం సంధ్యాకాలంలోను స్వామివారి సుప్రభాతం సంకీర్తనలు చేయడం, స్వామివారికి నివేదించిన ప్రసాదాన్ని మాత్రమే స్వీకరించాలని, దీక్ష విరమణ రోజున మహాపూర్ణాహుతిలో వినియోగించే ద్రవ్యాలను తిరు ముడిగా సమర్పించాలని నియమాలను నిర్దేశించారు. పదేళ్లలోపు ఆడపిల్లలు, 50 సంవత్సరాలు దాటిన మహిళలు మాత్రమే దీక్షలు ఆచరించాలని స్త్రిలకు వయస్సును నిర్ధేశించారు. వీటితో పాటు దీక్షా కాలంలో చేయకూడని పనులను కూడా నియమావళిలో సూచించారు. దీక్షా సమయంలో ధరించిన మాల, ప్రతివారు దీక్ష అనంతరం పూజా మందిరాల్లో భద్రపరచాలని సూచించారు. నృసింహదీక్షలు చేపట్టిన భక్తులకు దేవస్థాన సహాయ కార్యనిర్వాహణాధికారి ఆర్వివిఎస్స్ ప్రసాద్, సూపరిండెంట్ రమణ, అర్చకస్వాములు భక్తులకు మాలధారణ చేయించారు.

# అంబేడ్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి


సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ


అంబేడ్కర్‌కు నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

నర్సీపట్నం : అంబేడ్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాల్సిన బాధ్యత ఉందనిసిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణ అన్నారు. అంబేడ్కర్ 61వ వర్ధంతి సందర్భంగా బుధవారం నర్సీపట్నం అబీద్‌సెంటర్‌లోని విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. సమాన అవకాశాల గల భారతదేశాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. 70 ఏళ్ల నుంచి చూస్తే సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం, ఆలోచించే అభిప్రాయాలు వ్యక్తపరిచే అవకాశం, హోదా, అవకాశాలలో సమానత్వం, వ్యక్తి గౌరవం, దేశసమైక్యత, సమగ్రతతో కూడిన సోదరభారం కలిగిన నవభారత్ నిర్మాణం జరగలేదన్నారు. నిజానికి కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత చరిత్రను వెనక్కి మళ్లించే కార్యక్రమం ప్రారంభమైందన్నారు. కావున ఇలాంటి చర్యలను తిప్పి కొట్టి అంబేడ్కర్ కలలు కన్న సమాజాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు మాకిరెడ్డి రామునాయుడు, డిసిహెచ్.రాజుబాబు, డిహెచ్‌పిఎస్ జిల్లా నాయకులు ఎం.అప్పలరాజు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి శివలంక కొండలరావు, పట్టణ కార్యదర్శి రుత్తల పెదబుజ్జి, రూరల్ కార్యదర్శి జి.గురుబాబు, జిల్లా సమితి సభ్యులు షేక్ రజాక్, ఏఐఎస్ఎఫ్ ఫణీంద్ర పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

నాతవరం : నాతవరం మండల కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం పిహెచ్‌సి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగంలో అంటరానితనం నిర్మూలించారన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా అందరూ నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు డిసిహెచ్.రాజు, జిల్లా సమితి సభ్యులు షేక్ రజాక్, మండల కార్యదర్శి డి.అజయ్‌బాబు, ఎ. చిన్నంనాయుడు, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.


అంబేద్కర్‌కు నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

# దేవరాపల్లి లో సిపిఎం నిరసన

-బిజెపి, అర్ ఎస్ఎస్,దిష్టి బొమ్మ దగ్దం



దేవరాపల్లి : దేశంలో కులమత విద్వ్యాసాలను రెచ్చగొట అ ర ఎస్ ఎస్ ,బి జె పి దాడులను ఖండించాలని సిపిఎం డిమాండు చేసింది .బాబ్రీ మసీదు విధ్వ్యాసానికి 25 ఏళ్ళు అయిన సంబర్భంగా దేవరాపల్లి లో సిపిఎం అధ్వర్యంలో బుధవారం మతోన్మాదుల దిష్టి బొమ్మను దగ్దం చేసారు .అనంతరం సిపిఎం జిల్లా నాయకులు డి .వెంకన్న .రాజు మాట్లాడుతూ దేశ చరిత్రలో నేడు చీకటి దినంగా నిలిచిన రోజన్నారు .ఇరవై ఐదేళ్ల క్రితం జరిగింది ఈ దుర్గటన ప్రభావం నుంచి దేశ ప్రజలు ఇంకా బైటపడలేదన్నారు. అదే వారసత్వాన్ని నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం కొనసాగిస్తుందని అరోపించారు .దీన్ని దేశ ప్రజలు గ్రహించి అప్రమత్తంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు ,ఎప్పటికైనా ప్రజలు ఇటువంటి విద్వ్యాసాలకు ,భావ ఉద్రేకాలకు పోకుండా అందరు కలిసి మెలిసి ఉండాలని,అ ర్ ఎస్ ఎస్ .బి జె పి కుతంత్రాలను తిప్పికొట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీస్ జిల్లా నాయకులు కె .అప్పారావు ,బి .పేరయ్యా ,ఎస్ .సుధాకర్ ,కె .సింహాచలం, ఎం.సన్నిబాబు తదితరులు పాల్గొన్నారు

# ఇగ్నో పీజీ మేనేజ్‌మెంట్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాఖపట్నం: ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వవిద్యాలయం(ఇగ్నో) రీ-స్ట్రక్చర్డ్ మేనేజ్‌మెంట్ ప్రత్యేక పిజి డిప్లొమా కోర్సులు (హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ తదితరముల) కొరకు దరఖాస్తు చేసుకునేందుకు 31 డిసెంబర్‌కు గడువుతేదీగా ప్రకటించినదిగా రీజనల్ డైరక్టర్ డా.ఎస్.రాజారావు అన్నారు. జనవరి 2018 సెషన్ కొరకు ఈ దరఖాస్తులను ఇగ్నో కోరుతుంది. ఏదేనా డిగ్రీ పూర్తి చేసిన విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పు, పశ్చిమ గోదావరి, యానాం జిల్లాలకు చెందిన అభ్యర్థులు దీనికొరకు దరఖాస్తు చేసుకోగలరు. ఈ దరఖాస్తులు ఉషోదయ జంక్షన్, ఎంవీపీ కాలనీ, విశాఖపట్నం నందు దొరుకునని తెలిపారు. ఇతర వివరములకు ఫోన్ 0891-2511 200/300/400లకు, మొబైల్ నెం.8499084428 నెంబర్లను సంప్రదించగలరు.



**డా.బి.ఆర్.అంబేడ్కర్ 61వవర్ధంతి సందర్భంగా గ్రేటర్ విశాఖ సిటీ ఎస్సీ, ఎస్టీ దళితుల అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది బైపా అరుణ్‌కుమార్, గంట్యాడ శంకరరావు ఆధ్వర్యంలో ఎల్ఐసి బిల్డింగ్ వద్ద అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎమ్మెల్సీ ఎంవివిఎస్.మూర్తి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేదలకు పులిహోర ప్యాకెట్లు, వికలాంగులకు బియ్యం, పిల్లలకు పలకలు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆడారి కిశోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.**



**డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ ఫారమ్ కోర్టు ‘ఆశ్రా’ ఆధ్వర్యంలో ఈనెల 24వతేదీన జరగబోయే నేషనల్ కన్స్యూమర్స్ డే అవగాహన కోసం 5 రాష్ట్రాల నుంచి రెండువేల మందితో నిర్వహిస్తున్న 2కె రన్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వి.సూర్య భాస్కరం, డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ ఫారం-1 ఆనందరావు, ఆశ్రా చీఫ్ పేట్రాన్ హజీద్ సుల్తాన్ ఆలి, రతన్‌రాజ్ చేతుల మీదుగా బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కెవిఆర్.మహేశ్వరి, కె.సరోజ, పి.బాలకృష్ణ, జె.సత్య సాయిబాబా, ఎవిసి.నాగేశ్వరరావు, శేఖర్, కృష్ణ ప్రసాద్, బెహరా తదితరులు పాల్గొన్నారు.**

# పాలు పండ్లు పంపిణీ

కోటవురట్ల : సర్వోస్ ఇంటరేషనల్ పౌండేషన్, చైర్మన్ డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ ఐపిఎస్ ఆర్థిక సహకారంతో వైసిపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్సీ డివి.సూర్యనారాయణరాజు చేతుల మీదుగా మండలంలో సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పాలు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్‌ను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పి అప్పలరాజు, బికెపల్లి ఉప సర్పంచ్ బాబులు, స్వేరో సభ్యులు ఉన్నారు.

# దివ్యదర్శకం అందరూ వినియోగించుకోవాలి

## ఎంపీపీ దంగేటి రామకృష్ణ

రావికమతం : తిరుపతి దివ్యదర్శనం కోసం ప్రత్యేక బస్సులో బుధవారం భక్తులు కొత్తకోట బయలుదేరి వెళ్లారు. ఎంపిపి దంగేటి రామకృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న మంచి అవకాశమన్నారు. దీన్ని అందరూ సద్వినియోగం చేసుకొని తిరుమల దర్శనం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాల కూల్చివేత


271లో అక్రమ కట్టడాలను జేసీపీతో కూల్చుతున్న రెవెన్యూసిబ్బంది

సబ్బవరం: సబ్బవరం మండలంలోని సర్వే నెంబరు 271, కళాకారుల కోలనీల్లో పలు అక్రమ కట్టడాలను రెవెన్యూ సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్ధార్ పైల రామారావు మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### రావాడలో ఘనంగా

# అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

### ముఖ్య అతిథిగా హాజరైన బండారు



పరవాడ : మండలం లోనిరావాడ పంచాయితీలో ఎస్‌సీ కోలనీ లోడా. బి.ఆర్ .అంబేడ్కర్ విగ్రహన్ని పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారయణ మూర్తి అవిష్కరించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి అంబేడ్కర్ చేసిన సేవలను కోనియాడారు, ఈ కార్యక్రమానికి ఈయొక్క కార్యక్రమంలో జెడ్పీ టీసీ పైల జగన్నాధరావు ఎంపీపీమాసవరపు అప్పల నాయుడు, స్దానిక సర్పంచ్ వియ్యపు లక్ష్మి ,వియ్యపుచిన్న, జోగి నాయుడు, రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

### నేవీ నిర్వాసితుల సమస్యలు

# పరిష్కరించాలని వినతి

యలమంచిలి రూరల్ : నేవల్ బేస్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వైసిపి నేత బోదెపు గోవింద్ ఆధ్వర్యంలో నిర్వాసితులు ఎస్‌డిసి కార్యాలయంలో ప్రత్యేక ఉప కలెక్టర్ భాస్కరరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాడనర్సాపురం, కొత్తపట్నం, కొప్పుగుండుపాలెం నిర్వాసితులు మాట్లాడుతూ నేవీ కాలనీలోని సమస్యలు పరిష్కరించాలని, నేవల్‌బేస్‌ను ఆనుకొని ఉన్న గ్రామాలను కూడా నిర్వాసిత గ్రామాలుగా గుర్తించి నేవీ బయోమెట్రిక్ కారులు ఇవ్వాలని కోరారు. అలాగే యువత కర్మాగారాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఇలా 13 డిమాండ్లతో ఎస్‌డిసికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాధిత గ్రామాలకు చెందిన నేతలు, నిర్వాసితులు ఉన్నారు.

### మరుగుదొడ్ల నిర్మాణం

# త్వరితగతిన పూర్తి చేయాలి

రోలుగుంట : మరుగుదొడ్లు త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి ఏపిడి ఆనందరావు అన్నారు. బుధవారం మండలంలోని కె.అడ్డసారం పంచాయతీలో నిర్మిస్తున్న మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడ్డసరం పంచాయతీకి 180 మరుగుదొడ్లు మంజూరు అయ్యాయని, సుమారు 50 పూర్తి అయ్యాయన్నారు. మిగిలినవి కూడా పూర్తి చేయాలని సర్పంచ్ అప్పారావు, ఎంపిటిసి సత్యనారాయణను కోరారు.

# వంతెన నిర్మాణ పనులు ప్రారంభం

కొయ్యూరు : యు.చీడిపాలెం పంచాయతీలో గొట్టుపాడు యు.చీడిపాలెం మధ్య నిలిచిపోయిన వంతెన పనులను తిరిగి ప్రారంభించారు. వంతెన పనులను నిలిచిపోవడంతో పది గ్రామాల గిరిజనులు ఇబ్బందులు పడుతుండేవారు. దీంతో ఇంజనీరింగ్ విభాగం అధికారులు స్పందించారు. వెంటనే పనులు ప్రారంభించాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఏడాది కిందట గొట్టుపాడు అవతల నుంచి యు.చీడిపాలెం వరకు రోడ్డును వేశారు. అయితే కీలకమైన వంతెన నిర్మాణాన్ని విస్మరించారు. రోడ్డు వేసిన కాంట్రాక్టర్‌కి వంతెనను అప్పగిస్తే బాగుండేది. అలా కాకుండా వంతెన నిర్మాణాన్ని మరో కాంట్రాక్టర్‌ను అప్పగించారు. దీంతో జాప్యం జరుగుతుంది.

## ఏఎస్‌డబ్ల్యూఒ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి

నర్సీపట్నం : నర్సీపట్నం ఏఎస్‌డబ్ల్యూఒ కార్యాలయంలో అంబేద్కర్ 61వ వర్ధంతి వేడుకలు దళిత వర్గాల ఆధ్వర్యంలో జరిగాయి. సీనియర్ సిటిజన్ దిగుమర్తి పైడితల్లి చేతుల మీదుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దళిత, గిరిజన బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు ఆరుగొల్లు రాజుబాబు, రెల్లి సంఘం జిల్లా అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు, ఎమ్మార్పీఎస్ నియోజవర్గ కన్వీనర్ ఎం.సతీష్, మంగళగిరి లోవరాజు, గొలుగొండ మండల కార్యదర్శి కె.బాబ్జి, ఆరుగొల్లు జీవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

2018 డైరీలు, క్యాలెండర్లు హోల్‌సేల్
భారతీయ స్టేషనరీ & బుక్ సెంటర్
పూర్ణామార్కెట్ కార్ పార్కింగ్ ఎదురుగా
విశాఖపట్నం 530001
98499 92338, 2561749, 2781865

# వాడవాడల ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



యానాం : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహేబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 61 వ వర్ధంతిని వాడవాడలా ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో (పాతబస్టాండ్) అంబేద్కర్ నిలువెత్తు కాంస్య విగ్రహానికి పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వర రావు, మున్సిపల్ కమీషనర్ జి. గౌరీసరోజిని పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే నివాళులర్పించినవారిలో మున్సిపల్ మాజీ చైర్మన్ గిడ్ల చంద్రరావు, విద్యాశాఖ అధికారి కాలేసాయినాద్, సిఐ కైదీ యాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంఎ సిరాజ్జున్, మత్స్యశాఖ ఇన్‌చార్జి ఎడి దడాల గొంతియ ఐటిఐ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ లంకా చంద్రరావు, బోళ్ళ జీగి, లంకా క్రిష్ణారావు, ఎఇ డి. బాలరాజు, మడికి వెంకటేశ్వర్లు, ఎస్. శంకరరావు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి మున్సిపల్ కమీషనర్ జి. గౌరీ సరోజిని పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అలాగే ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. యానాం పరిసర ప్రాంతాలలో దళిత గ్రామాలలో గ్రామ పెద్దలు, యువజన, మహిళ సంఘ సభ్యులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ సర్కిల్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సంక్షేమ సంఘం ఎస్ఎస్టీ ఉద్యోగుల సంక్షేమసంఘం సభ్యులు పూలమాలలు వేసి నివాళలర్పించారు.

# పలు సామజిక కార్యక్రమాలు చేపడతాం



పెదపూడి : కాకినాడ రూరల్ శ్రీరామ్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులుకు దంతాల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని దంత వైద్య శిబిరం నిర్వహించారు కార్యక్రమం లో భాగంగా ఐ డి ఎ అధ్యక్షుడు డాక్టర్ రఘు రామ్ మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపడతామని పచ్చదనం కోసం కృషి చేస్తామన్నారు ఐడిఎ ఉపాధ్యక్షుడు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ మా అసోసియేషన్ తరపున ఈ సంవత్సరం అక్షయ పాత్ర అనే కార్యక్రమంద్వారా పేద పిల్లలకు, వృద్దులకు, వికలాంగులకు ఆహారం అందించ డానికి వైద్యులు అందరితోకలిసి ఈ కార్యక్రమన్ని నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నాము అన్నారు.

# గృహనిర్మాణ అవకతవకలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

తాళ్లరేవు : మండలంలోని జరుగుతున్న ప్రభుత్వ గృహ నిర్మాణ పథకంలో అధికారులు పలు అవకతవకలకు పాల్పడుతున్నారని సంబంధిత అధికారులపై చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌కు ఎమ్.ఎల్.కె. నగర్‌కు చెందిన కాంద్రకోట దేవానందం ఫిర్యాదుచేశారు. జార్జి పేట పంచాయతీ పరిధిలో గృహనిర్మాణ సంస్థ అధికారులు లబ్ధిదారులకు పంపిణీచేసిన ఐఎవై ఎన్‌టిఆర్ హౌసింగ్ పథకంలో కొన్ని పేర్లు పథకాలతో పంపిణీచేసినా లబ్ధిదారులకు ఇప్పటి వరకు నిధులు మంజూరుచేయకుండా అవకతవకలకు పాల్పడ్డారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. పథకాలు మంజూరుచేసి వారి పేరున ఇవ్వవలసిన నిధులు ఏళ్ళుగడుస్తున్నా మంజూరు చేయ లేదన్నారు. వృద్ధాప్యం పించను పొందుతూ ఇళ్ళు నిర్మించకపోయినా హౌసింగ్ రుణంలో రూ. 95 వేల రుణాన్ని మంజూరు చేశారన్నారు. ఆకుమత్తి సత్తెమ్మ, పలెవల రాజేశ్వరి, తాటపూడి సూర్యకుమారి, ఈ కోవలోకి వస్తారన్నారు. తాళ్లరేవు హౌసింగ్ ఎఇ ఈ అవకత వకలకు పాల్పడుతున్నారని, ఆతనిపై చట్టపర మైన చర్యలు చేపట్టాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

# దేశ భవిష్యత్తును నిర్దేశించిన వ్యక్తి డా॥ బి.ఆర్.అంబేద్కర్



రావులపాలెం : స్థానిక వైసిపి కార్యాలయంలో బుధవారం డా॥ బి.ఆర్.అంబేద్కర్ 61 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. మండల ఎస్‌సి సెల్ అధ్యక్షుడు కప్పల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్‌పిపి కోట చెల్లయ్య, గొలుగూరి మునిరెడ్డి, కర్రి నాగిరెడ్డిలు అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్‌పిపి కోట చెల్లయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనా విధానముతో రచించిన భారత రాజ్యాంగమే ఈ దేశానికి సమసమాజాన్ని నిర్మిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎమ్‌పిపి దండు వెంకట సుబ్రహ్మణ్యవర్మ, దొమ్మేటి అర్జునరావు, కోనాల రాజు, బొక్కా వెంకటలక్ష్మి, కాశి నాగేశ్వరరావు, కొండేపూడి రామకృష్ణ, ఓదూరి దానయ్య, అంబటి సుబ్బలక్ష్మి, పులుగుర్త రామారావు, కామగళ్ళ మల్లేశం, ఇళ్ళ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వెదిరేశ్వరం రోడ్‌లో గల బిజెపి కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం గంధ్రోతు వీర గోవిందరావు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కంకటాల వెంకటరత్నం (నాని) మాట్లాడుతూ మన దేశ ప్రజలకోసం ఎంతో సహాయ సహకారాలు అందించిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అని, ప్రపంచం గర్వించదగ్గ మహా మేదావి అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరి గాయత్రి, సబ్బెళ్ళ వరలక్ష్మి, మేడపాటి వెంకటలక్ష్మి, మండా జ్యోతి, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 15 వరకు ఓటరు నమోదు పొడిగింపు

యానాం : 18 ఏళ్ళు దాటిన యువత యువకులకు ఓటు హక్కు కల్పించాలన్న కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు చేపట్టిన ప్రత్యేక ఓటర్ల నమోదు ప్రక్రియ డిసెంబర్ 15 వరకు పొడిగిస్తూ కేంద్రం ఆదేశాలు జారీచేసిందని ఓటరు నమోదు అధికారి దవులూరి సుభ్రమణ్యేశ్వరరావు తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా ఇంటింటికి తిరిగి క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్న బూత్‌స్థాయి అధికారులు ఇంటి యజమానులను ఓటరు వివరాలు,ఫోన్ నెంబర్, ఇ మెయిల్ చిరునామాలను, నమోదుచేసుకొవడంతో పాటు జిపిఎస్ ద్వారా అనుసంధానం చేస్తున్నారన్నారు. బిఎల్‌ఒలకు సమాచారం అందించడంలోప్రజలు తమ వంతు సహకారం అందించాలని కోరారు.

# వైసిపి ఆద్వర్యంలో ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని ధర్న

అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్ధానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్ధానిక రావిచెట్టు సెంటర్ నందు ఉన్న అంబేద్కర్ విగ్రహం ఎదురుగా టౌన్ వైసిపి అధ్యక్షుడు రాయవరపు.భాస్కరరావు ఆద్వర్యంలో ఫిరాయింపు నిరోదక చట్టమును అవమానపరిచే ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క మనుగడ ఎంతో కాలం సాగదని వైసిపి కార్యకర్తలు ధర్నా చేసారు. ఈ కార్యక్రమంలో సరమర్ల.మధుబాబు మాట్లాడుతూ నిసగ్గుగా వైయస్ఆర్ సిపి గుర్తుపై నెగ్గిన 23 మంది ఎమ్మెల్యే లను సంతలో పసువులును కొన్నట్లు కొని వారికి టిడిపి కండువాలను కప్పిన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు వెంటనే ఆ 23 మంది ఎమ్మెల్యేలచే రాజీనామా చేయించి ఎన్నికలకు వెళ్లాలని లేని పక్షములో రాజ్యాంగాన్ని ఖూని చేసినవారు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి. అప్పారావు, దడాల.సతీష్, రాయి.శ్రీను,మోషేరావు,బొబ్బిలి. వెంకన్న,బత్తుల.రవికుమార్, తాటిపాక.కృష్ణ, గణేషుల.బాబ్జి,అర్లి.సూరిబాబు తదితరులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌పై అవగహనకై న్యాయవాదులు బైక్ ర్యాలీ

భీమునిపట్నం : భీమునిపట్నం జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేసేందుకు ప్రచారం కలిపించడంలో భాగంగా ఈ రోజు ఉదయం భీమిలి న్యాయమూర్తులు, న్యాయవాదులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈనెల 9 దిన భీమిలిలో లోక్ అదాలత్ పురస్కరించుకొని ఈ పలుకేసులు పరిష్కరించనున్నట్లు తెలిపారు ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవలని కోరుతూ భీమిలి నాలుగవ మెట్రో పాలిటిన్ మేజిస్ట్రేట్ కె మురళీమోహన్, ఆరవ మెట్రో పాలిటిన్ మేజిస్ట్రేట్ ఎం.సుదారాణి ఆద్వర్యంలో న్యాయవాదులు, వాకర్స్, క్లబ్ సభ్యులు భీమిలి నాలుగవ మెట్రో పాలిటిన్ మేజిస్ట్రేట్ కోర్టు నుండి తగరపువలస వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.

# చెపలుప్పాడలో కలెక్టర్ ఏర్పాట్లు పరిశీలన



భీమునిపట్నం : భీమునిపట్నం మండలం చెపలుప్పాడలో బుధవారం కలెక్టర్ 'ప్రవీణ్ కుమార్ సందర్శించారు. ఈనెల 9 వ తేదీన ఉపరాష్ట్రపతి సి.ఎం. ల పర్యటన సందర్భంగా ఏర్పాట్లను పరిశిలించారు. ఇందులో భీమిలి ఎం.పి.డి.ఓ కె హరిప్రసాద్, విస్తరణాధికారి కుమార్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అంగన్ వాడీ కేంద్రాలు ప్రారంభం

పెదపూడి: డాక్టర్ బి అర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి వీటిని ప్రారంభించారు. బి ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో చేసారని ఆమె అన్నారు. రూరల్ మండలంలో 22 అంగన్ వాడి భవనాలు,కరప మండలంలో 14అంగన్ వాడీ భవనాలు ఒకే రోజున ప్రారంభించడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో కొవ్వాడలో మట్టాప్రకాష్ గౌడ్ చీడిగలో పితాని అప్పన్నా తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పధకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



ఆలమూరు : పలుశాఖల ద్వారా ప్రభుత్వం రైతులకు అందించే పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆత్మ కమిటీ ఛైర్మన్ నూని వీర్రాజు చౌదరి అన్నారు. స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు వారి కార్యాలయం వద్ద బుధవారం ఆత్మ ఛైర్మన్ నూని వీర్రాజు అధ్యక్షతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని వర్క్‌షాప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు సిహెచ్.కె.వి. చౌదరి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో రైతులు తీసుకోవలసిన మెళుకవలు, వరివంగడాలు, విత్తనశుద్ధి, రబీలో తీసుకోవలసిన మెళుకవలు వివరించారు. పశుసంవర్ధకశాఖ అధికారి డా॥ జి.భానుప్రసాద్ మాట్లాడుతూ పశుగ్రాసం పంపకం ద్వారా కలిగే ఉపయోగాలు, మన కోడి పథకం అజోల్లా పెంపకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఫ్ఎసి మెంబరు శ్రీ పిల్లా వీరవెంకటరాజు, ఆత్మ కమిటీ సభ్యులు, మండల వ్యవసాయశాఖాధికారి కె.వి.ఎన్.రమేష్‌కుమార్, ఆత్మ బి.టి.ఎం. శ్రీ టి.కె.డాక్టర్‌బాబు, మార్కెట్‌కమిటీ సూపర్‌వైజర్ పి.వర్మ, ఏఈఓ చిన్నం భువనేశ్వరి, ఎంపిఈఓలు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్ధానిక రావిచెట్టు సెంటర్ నందు ఉన్న డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ 61 వ వర్ధంతిని పురష్కరించుకొని స్ధానిక నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచి రాజాల. గంగాభవాని, వైసిపి నాయకులు శెట్టిబత్తుల. కుమార్ రాజా, సరమర్ల. మధుబాబు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 61వ వర్ధంతి సందర్భంగా ముందుగా ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అణగారిన వర్గాల గొంతుక అని తెలిపారు.

అంబేద్కర్ సమానత్వాన్ని, సోదర భావాన్ని చాటి చెప్పారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో స్దానిక టిడిపి నాయకులు రాజాల.చిట్టిబాబు, బొమ్మిడి. సత్తిబాబు, మడ్డు. వీరబాబు అదేవిధంగా స్దానిక వైసిపి నాయకులు బాస్కరరావు, కొండపల్లి. అప్పారావు, దడాల. సతీష్, తాటిపాక.కృష్ణ, రాయి.శ్రీను, బత్తుల. రవికుమార్, రవి మాష్టారు తదితరులు పాల్గొని ఘనంగా అంబేద్కర్‌కి నివాళులు అర్పించారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 61 వ వర్ధంతి



భీమునిపట్నం : మండలం తాల్లవలస పంచాయతీ ప్రభుత్వ హేల్తసెంటర్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 61 వ వర్ధంతి వేడుకలు దళిత సంక్షేమ సేవాసంఘం అద్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా భీమిలి మండలాద్యక్షులురాలు యరబాల క్రిష్ణవేణి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించుట వలన పురుషులతో సమానంగా స్రీలు కూడా అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ఆయన ఆలోచన విధానం ఈ దేశానికీ ఉపయోగంమని ఆయన అడుగు జాడల్లో నడుచుకోవడం ఆయనకి ఇచ్చిన నిజమైన నివాళి అని అన్నారు. తదనంతరం రోగులకు రొట్టెలు, పాలు పండుళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం ఎం.పి.పి. చెన్నావరలక్ష్మి, దళిత సంక్షేమ సేవాసంఘం జిల్లా అద్యక్షులు పతివాడ రాంబాబు, టి.డి.పి మండల పార్టీ అద్యక్షులు డి.ఏ.ఎన్.రాజు, సామంతుల సత్తిరాజు, ఆసుపత్రి ఎఒ సిబ్బంది, టి.డి.పి. నాయుకులు యరబాల. అనిల్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.అలాగే తగరపువలసలో సి.పి.ఎం, సి.పి.ఐ.కె.వి.పి.ఎస్ ఆద్వర్యంలో తగరపువలస జంక్షన్లలో, బంగ్లా మెట్ట, విలాసవానిపేటలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అరిప్పించారు, ఈ కార్యక్రమంలో అల్లు. బాబురావు ,రవ్వ. నరసింగ రావు, ఎస్.అప్పలరాజు, ఆర్.ఎస్.ఎన్.మూర్తి. భాగం. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

## గాయిత్రి విద్యా పరిషత్

# నవీన సాంకేతిక పద్ధతులతో కళాశాల నిర్మాణం

విశాఖపట్నం : నగరంలో ద్వారకానగర్‌లో గల గాయిత్రీ విద్యాపరిషత్ డిగ్రీ, పీజీ కళాశాల నూతన భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు బాపు భవన్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో ఆచార్య పిఎస్. రావు మాట్లాడుతూ అత్యాధునిక హంగులతో అధునికంగా సాంకేతిక పద్ధతిలో విద్యాపరిషత్ కళాశాల ఇంజనీరింగ్ పర్యవేక్షణలో నిర్మాణం జరుగుతుందన్నారు. ఆసాధారణమైన ప్రమాణాలతో ఆచార్య దక్షిణమూర్తి ఉపాధ్యక్షుడు ఆచార్య ప్రగడ రాజగణపతి గాయిత్రీ విద్యా సంస్థలన్నింటిలో నిర్మాణ పనుల్లో నూతన సాంకేతిక పద్ధతులు అవలంభించినట్లు చెప్పారు. తమ కళాశాల ఏర్పాటుకు బాపు వారి కృషి అభినందనీయమన్నారు. గాయిత్రీ విద్యా సంస్థల్లో 40 వేల చదరపు అడుగులలో 1,50,000 చదరపు అడుగుల్లో మూడు అంతస్థుల భవనాలు గాయిత్రీ వైద్య విద్యాలయంలో ఈఫ్రీకాస్ట్ టెక్నొలిజీతో అద్భుత విజయాలు సాధించామన్నారు. పూర్వ ఆచార్యులు ఆచార్య వీరభద్రరావు, డిపిఎస్ కామేశ్వరరావు నిరంతరం పరిశీలనలో నిర్మాణం జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో వారితోపాటు అధ్యాపకులు భవానీ, చారి, తదితరులు హాజరైయ్యారు.

# 8న బోధన సామగ్రి మేళ

తాళ్లరేవు : ప్రాథమిక స్థాయినుండి పిల్లలో ఉండే సృజనాత్మకతను వెలికితీసేందుకు వారిలో ఉండే ప్రతిభను గుర్తించేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని మండల విద్యాశాఖ అధికారిణి ఎ మంగయ్యమ్మ అన్నారు. మండల విద్యాశాఖ కార్యాలయంలో ప్రాథమిక పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో హాజరు శాతం పెంపు మధ్యాహ్న భోజన పథకం నిర్వాహణ, పారిశుద్ధ్యం స్వచ్ఛ్ భారత్ బడిబయట పిల్లల గుర్తింపు వంటి ఆంశాలపై చర్చించారు. విద్యాబోధన సకాలంలో పూర్తిచేయాలన్నారు. ప్రాథమిక స్థాయిలో వివిధ అంశాలలో ప్రతిభ చూపే విద్యార్థులకు ఈ నెల 8న బోధన సామగ్రి మేళను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలనుండి విద్యార్థులను తయారుచేసిన ప్రాజెక్టులను ప్రదర్శించే విధంగా ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఆనాల లోవరాజు, ఉపాధ్యాయుడు కాశి రవింద్ర, పిఆర్‌పిలు తరాల మీరా సాహెబ్, మచ్చరాజేంద్ర, వైఎన్ఎల్‌కుమార్, రేవు మానస, కాశీ శ్రీనివాసు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ అదుపుతప్పి వ్యక్తి మృతి

రావులపాలెం : పందిని ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం రావులపాలెంలో చోటు చేసుకుంది. ఏఎస్సై ఆర్.వి. రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి దేవరపల్లికి చెందిన గుడాల రవి తన కుమారుడు సాయి ధనరాజుతో బైక్‌పై ఈతకోటనుండి రావులపాలెం వైపు వస్తుండగా తెల్లవారుఝామున 5 గంటల సమయంలో స్థానిక మార్కెట్ యార్డ్ వద్దకు వచ్చేసరికి పందుల మందను తప్పించబోయి అదుపుతప్పి పడిపోవడంతో సాయిధనరాజుకు స్వల్పగాయాలయ్యాయని, రవి తలకు తీవ్రగాయం అయ్యి స్పృహ కోల్పోగా వైద్యం నిమిత్తం స్థానికులు కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్య పరీక్షలు నిర్వహించి అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు తెలిపారన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# చిత్రభాను

## రామ్ లీలాపై నందమూరి హీరో దృష్టి!



నందమూరి కల్యాణ్‌రామ్ కొంత గ్యాప్ తీసుకొని వరసపెట్టి సినిమాలు అంగీకరిస్తున్నాడు. ప్రస్తుతం ఎంఎల్‌ఏ-మంచి లక్షణాలున్న అబ్బాయి అనే సినిమాలో నటిస్తున్నాడు. ఉపేంద్ర మాధవ్ అనే కొత్త దర్శకుడు తెరకెక్కిస్తోన్న ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాతో పాటు జయేంద్ర దర్శకత్వంలో కల్యాణ్‌రామ్ మరో సినిమాలో నటిస్తున్నాడు. ఈ రెండు సినిమాలనూ వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేలా ప్లాన్ చేస్తున్నాడు. అయితే ఇప్పుడు ఈ హీరో దృష్టి ఓ మలయాళ సినిమాపై పడినట్లు తెలుస్తోంది.

స్టార్ హీరో దిలీప్ నటించిన రామ్ లీలా అనే సినిమా ఇటీవల విడుదలైన సంగతి తెలిసిందే. స్పైడర్ సినిమాతో పాటు వచ్చిన ఈ సినిమా కేరళలో మహేష్ సినిమాకు మంచి పోటీనిచ్చింది. అతి తక్కువ బడ్జెట్‌లో తెరకెక్కించిన ఈ సినిమా రూ.50 కోట్ల వరకు వసూళ్లు రాబట్టింది. ఈ సినిమాను స్పెషల్ స్క్రీనింగ్ వేయించుకొని చూసిన కల్యాణ్‌రామ్, ఆయన సన్నిహితులు రీమేక్ పట్ల ఆసక్తి చూపుతున్నారని సమాచారం.

తెలుగు అనువాద హక్కులను దక్కించుకొని.. కథను హ్యాండిల్ చేయగలిగే దర్శకుడు దొరికిన వెంటనే షుటింగ్ మొదలుపెట్టాలని భావిస్తున్నారట. ఈ సినిమా రాజకీయ నేపథ్యంలో ఉంటుంది. ఈ కథలో తెలుగు ప్రేక్షకులకు తగినట్లుగా కొన్ని మార్పులు చేర్పులు చేయనున్నారట.

## పద్మావతికి శత్రుఘ్నసిన్హా షాక్





బాలీవుడ్ నటులు దీపికా పదుకొణె, షాహిద్ కపూర్, రణ్‌వీర్ సింగ్ ప్రధాన తారాగణంగా నటించిన చిత్రం పద్మావతి. రాజ్‌పుత్ మహారాణి పద్మిని జీవితం ఆధారంగా ఈ సినిమాను రూపొందించారు. సంజయ్‌లీలా భన్సాలీ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు.

కాగా ఈ సినిమాలో తమ మహారాణి పద్మిని గురించి తప్పుగా చూపించారని, చరిత్రను వక్రీకరించారని రాజ్‌పుత్ కర్ణిసేన కార్యకర్తలు, పలువురు భాజపా నేతలు ఆరోపిస్తున్నారు. సినిమా విడుదలను వ్యతిరేకిస్తున్నారు.

మరోపక్క ఈ సినిమాకు పలువురు బాలీవుడ్ సినీ ప్రముఖులు మద్దతు తెలిపారు. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ ప్రతి ఒక్కరికి ఉందన్నారు. కాగా ఇదే వివాదంపై ఇటీవల ప్రముఖ నటుడు, భాజపా ఎంపీ శత్రుఘ్న సిన్హా మాట్లాడారు. ప్రధాని మోదీ, సినీ ప్రముఖులు అమితాబ్ బచ్చన్, ఆమిర్ ఖాన్, షారుక్ ఖాన్‌లు ఎందుకు ఈ వివాదం గురించి స్పందించడం లేదని ప్రజలు అడుగుతున్నారని ట్వీట్ చేశారు.

కాగా బుధవారం రాజ్‌పుత్ కర్ణిసేన కార్యకర్తలు శత్రుఘ్నకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయనను సత్కరించి, మహారాణి పద్మిని చిత్ర పటాన్ని బహూకరించారు.

ఈ సందర్భంగా శత్రుఘ్న సిన్హా భన్సాలీకి వ్యతిరేకంగా మాట్లాడి షాక్‌కు గురి చేశారు. పద్మావతి సెన్సార్ పూర్తి కాకముందే మీడియా కోసం స్క్రీనింగ్ ఏర్పాటు చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. భన్సాలీ రాజ్‌పుత్ సంఘం కోసం ప్రత్యేక ప్రదర్శనను ఏర్పాటు చేయాలని ఆరోపించారు. ఈ వివాదంపై ప్రధాని మోదీ, ఐఅండ్‌బి శాఖ మంత్రి స్మృతి ఇరానీ మౌనం వీడాలని కోరారు. అంతేకాదు భన్సాలీ పద్మావతి సినిమాను రాజ్‌పుత్ కర్ణిసేన కార్యకర్తలకు చూపిస్తానని మాట ఇచ్చారని, కానీ దాన్ని నిలబెట్టుకోలేదని తప్పుపట్టారు.







## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రత్న డా.బి.ఆర్.అంబేద్కర్

### - ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు





గాజువాక: బడుగు బలహీన, దళిత వర్గాల అభ్యున్నతికి, సంక్షేమానికి పాటు పడ్డ మహనీయుడు భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా.బి.ఆర్.అంబేద్కర్ అని దళిత నాయకులు, వివిధ వర్గాల నాయకులు, ప్రతినిధులు కొనియాడారు. పారిశ్రామిక ప్రాంతం సింథియా, మల్కాపురం, శ్రీహరిపురం, గాజువాక, పెదగంట్యాడ, చినగంట్యాడ, అగనంపూడి, స్టీల్ ప్లాంట్, అక్కిరెడ్డి పాలెం, కూర్మన్న పాలెం తదితర ప్రాంతాలలో డా.బి.అర్ అంబేద్కర్ 61వ వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొని యాడారు. ఆయన అడుగు జాడలలో మనమందరం నడవాలన్నారు. ఆయన ఆశయ సాధనకు మనమందరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ వర్గాలకు చెందిన నాయకులు మర్డపూడి పరదేశి, గంట్యాడ గోవిందరాజు, కాకినాడ పెంటరావు,ఎస్సీ, ఎస్టీ సెల్ ప్రతినిధులు, హెచ్‌ఎస్‌ఎల్ యూనియన్ ప్రతినిధులు దాకారపు నూకరాజు సి.పి.ఐ నాయకులు ఎ.జె.స్టాలిన్, దళిత నాయకులు గూడేల బాబురావు, రాం రాంజీ సంక్షేమ సంఘం నాయకులు కాకరరమణ, ముప్పిడి వెంకట గిరి, దళిత సంక్షేమ సంఘం నాయకులు, తెదేపా నాయకులు శీరం పైడిరాజు, పిల్లా అచ్చారావు, తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు




కంచరపాలెం : భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని గ్రేటర్ విశాఖ 37వవార్డులో ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సంఘం ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇందులో భాగంగా సభ్యులు మాట్లాడుతూ నవ భారతావనికి అంబేద్కర్ చేసిన సేవలు కొనియాడారు. సమాజంలో ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం పండ్లు, స్వీట్లు పంచిపెట్టారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ మన్నం లక్ష్మీపూజతో పాటు జిల్లా జనరల్ సెక్రటరీ జోహన్, సంఘం ప్రెసిడెంట్ చిరంజీవి, సత్తాడ అప్పారావు, దీపు, చిన్న తదితరులు పాల్గొన్నారు.




## నీతి అయోగ్ కు శ్రీ ప్రకాష్ విధ్యార్థుల ప్రాజెక్ట్ ఎంపిక




పాయకరావుపేట: జాతీయ స్థాయిలో నీతి అయోగ్ నిర్వహించిన అటల్ టింకరింగ్ మారథాన్ 2017కు స్థానిక శ్రీ ప్రకాష్ విధ్యార్థులు తయారుచేసిన ప్రాజెక్ట్ ఎంపికైంది. కె.లోకేష్, గణేష్ ,మణికంఠ,అక్షయ్ ,వర్మ లు తయారుచేసిన వ్యవసాయ టెక్నాలజీ అనే ప్రాజెక్ట్ నీతి అయోగ్ గు ఎంపికైంది.రైతులు తమ వ్యవసాయ బోర్లను ఇంటినుంచే ఆన్ ఆఫ్ చేసుకునే విధంగా ప్రాజెక్ట్ తయారుచేసారు.డిల్లోలో ఈనెల 15,16తేదీల్లో జరిగే కార్యక్రమంలో విధ్యార్థులు ప్రాజెక్ట్ తోసహా హాజరుకానున్నారు. తమ కళాశాల విధ్యార్థుల ప్రతిభను శ్రీప్రకాష్ విధ్యాసంస్థల సహాయ కార్యదర్శి సి హెచ్ విజయ్ ప్రకాష్ తదితరులు అభినందించారు.

## అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో మైక్యూర్ హాస్పిటల్




విశాఖపట్నం : ఆంధ్ర యూనివర్సిటీ ప్రాంతంలో అంతర్జా తీయ చలన చిత్రోత్సవం14వ వార్షికోత్సవం సంబరాల్లో భాగంగా మైక్యూర్ హాస్పిటల్ పాల్గొనడం జరిగినది. 5 రోజుల అంతర్జాతీయ చలన చిత్రోత్సవం వార్షికోత్సవాలు డిసెంబర్ 6వ తేదీ నుండి డిసెంబర్ 10వ తేదీ వరకు జరగనున్నాయి. ఫిల్మ్ ఫెస్టివల్ ముఖ్య అతిధులుగా మానవ వనరుల శాఖ మంత్రి గంట శ్రీనివాస్ రావు, ఆంధ్ర యూనివర్సిటీ ప్రధాన పోషకులు ఆచార్య నాగేశ్వర్ రావు మరియు సినిమా అతిధులు సీనియర్ సినీ నిర్మాత కాట్రగడ్డ మురారి , సీనియర్ నటి శ్రీమతి ఎస్. రోజారమణి , సీనియర్ నటులు ఎస్. చక్రపాణి పాల్గొన్నారు. అంతర్జాతీయ చలన చిత్రో త్సవం వార్షికోత్సవంలో పాల్గొన అభిమానులకు మైక్యూర్ హాస్పిటల్ వారు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు.

మైక్యూర్ హాస్పిటల్ 75 మంది అభిమానులకు వైద్య బృందం రాండమ్ బ్లడ్ షుగర్, బీపీ, పొడువు మరియు బరువు వైద్య పరీక్షలు నిర్వహించించారు. అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో మైక్యూర్ వైద్య బృందం మెరుగైన ఆరోగ్య విషయంలో సలహాలు, సూచనలు అందించారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగాస్తాం

పాయకరావుపేట : మండలంలోని మంగవరం గ్రామంలో బుధవారం రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 61వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.స్థానిక హరిజన కాలనీ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి అంబేద్కర్ అమర్ రహే నినాదాల తో ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా దళిత హక్కుల పోరాటసమితి అధ్యక్షుడు రవిప్రకాష్ మాట్లాడుతూ సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన అంబేద్కర్ ఆశయాలను కొనసాగించవలసిన బాధ్యత మనందరిపై వుందన్నారు. సిపిఐ మండల కమిటీ కార్యదర్శి వెలుగుల అర్జునరావు మాట్లాడుతూ అణగారిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించి సమసమాజ స్థాపనకోసం అహర్నిశలు శ్రమించిన అంబేద్కర్ ప్రజల మనస్సులో చిరస్మరణీయుడన్నారు. ఈ కార్యక్రమంలో బోడపాటి సత్యనారాయణ,వై ఎస్ రాజు, కృష్ణ,నానాజీ తదితరులు పాల్గొన్నారు.



# భారత్-శ్రీలంక మూడో టెస్టు డ్రా

## కోహ్లీసేనకు వరుసగా తొమ్మిదవ సిరీస్ విజయం




దిల్లీ: అటు.. ఇటు అవడమంటే ఇదే! తేలిపోతారు అనుకున్న లంకేయులు అసాధారణంగా పోరాడారు. తేల్చేస్తారులే అనుకున్న టీమిండియా కుర్రాళ్ల వికెట్లు తీయలేక తేలిపోయారు! చివరికి శ్రీలంకతో చివరి టెస్టును డ్రాగా ముగించారు.

సిరీస్ విజయమే టీమిండియాకు ఊరటనిచ్చే అంశం. మూడు టెస్టుల సిరీస్‌ను 1-0తో కైవసం చేసుకున్న భారత్‌కు ఇది వరుసగా తొమ్మిదో సిరీస్ విజయం. దీంతో గతంలో ఈ ఘనత సాధించిన ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ సరసన కోహ్లీసేన నిలిచింది. సిరీస్‌లో 610 పరుగులు చేసిన సారథి విరాట్ కోహ్లీకి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ దక్కింది.

**అడ్డుకున్న ఇద్దరు**

భారత్-శ్రీలంక చివరి టెస్టు చివరికి డ్రాగా ముగిసింది. కోహ్లీ సేన మార్చి మార్చి బౌలర్లను ప్రయోగించినా ఫలితం దక్కలేదు. లంకేయుల అసాధారణ పోరాటం ముందు టీమిండియా ప్రణాళికలు పారలేదు. ఐదో రోజు, బుధవారం ఓవర్‌నైట్ స్కోరు 31/3తో బ్యాటింగ్ ఆరంభించినపర్యాటక జట్టు పట్టు వదల్లేదు. టీమిండియా మిగతా ఏడు వికెట్లు పడగొట్టకుండా ధనంజయ డిసిల్వా (119 రిటైర్డ్ హర్ట్; 219 బంతుల్లో 15x4, 1x6), కొత్తకుర్రాడు రోషన్ సిల్వా (74నాటౌట్; 154 బంతుల్లో 11x4) అడ్డుగా నిలిచారు. వారికి నిరోషన్ డిక్వెలా (44 నాటౌట్; 72 బంతుల్లో 6x4), సారథి దినేశ్ చండిమాల్ (36; 90 బంతుల్లో 2x4) తోడుగా నిలిచారు.

**87 ఓవర్లలో 2 వికెట్లు**

రోజుమొత్తం బౌలింగ్ చేసిన టీమిండియా 7 వికెట్లు పడగొట్ట లేకపోయింది. 87 ఓవర్లలో కేవలం రెండు వికెట్లే తీసింది. జట్టు స్కోరు 35 వద్ద ఏంజెలో మాథ్యూస్ (1)ని జడేజా పెవిలియన్‌కు పంపించాడు. 147 వద్ద చండిమాల్‌ను అశ్విన్ బౌల్డ్ చేశాడు. అంతే... మిగతాదంతా లంకేయుల పోరాటమే. తొలుత ఆచితూచి ఆడిన ధనంజయ డిసిల్వా అర్ధశతకం ముందు బౌండరీలు బాదడం ప్రారంభించాడు.

తొడ కండరాలు పట్టేయడంతో రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగే వరకు అలాగే వూపు కొనసాగించాడు. జడేజా, అశ్విన్ బౌలింగ్‌ను సులభంగా ఆడేశాడు. అతడు మైదానం వీడినా పరిస్థితిని భారత్ సద్వినియోగం చేసుకోలేకపోయింది. తొలి ఇన్నింగ్స్‌లో డకౌటైన అరంగేట్రం కుర్రాడు రోషన్ డిక్వెలా అర్ధశతకంతో వికెట్ పడకుండా కాచుకున్నాడు. అతడికి సీనియర్ డిక్వెలా తోడుగా నిలిచాడు. శ్రీలంక 103 ఓవర్లకు 299/5తో నిలిచింది. ఆట ముగిసేందుకు మరో 7 ఓవర్లు ఉండగా రెండు జట్ల కెప్టెన్లు డ్రాకు అంగీకరించారు. బర్త్‌డే బాయ్ జడేజా 3 వికెట్లు తీశాడు.

**స్కోరు వివరాలు**

**భారత్ తొలి ఇన్నింగ్స్: 536/7 డిక్లేర్ - శ్రీలంక తొలి ఇన్నింగ్స్: 373**

**భారత్ రెండో ఇన్నింగ్స్: 246/5 డిక్లేర్**

**శ్రీలంక రెండో ఇన్నింగ్స్: 299/6 (103 ఓవర్లకు)**

మనకోసం అమరులయ్యారు..

# వారి పిల్లలను చదివిద్దాం

## రక్షణమంత్రికి నేవీ చీఫ్ లేఖ



దిల్లీ : దేశం కోసం వీర మరణం పొందిన సైనికుల పిల్లల చదువుకయ్యే ఖర్చుపై కేంద్రం పరిమితి విధించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై నేవీ చీఫ్ అడ్మిరల్ సునీల్ లంబా కేంద్ర రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాశారు. ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. వారు మన కోసం ప్రాణ త్యాగం చేశారు. వారి త్యాగాలు ఎంతో గొప్పవి. వారి పిల్లల చదువుకయ్యే ఖర్చుపై పరిమితిని విధించకండి. వారి కుటుంబాలకు అందించే సాయం వారికి భరోసాను కల్పిస్తుంది. అంటూ లేఖలో పేర్కొన్నారు.

రాజ్యసభ ఎంపీ రాజీవ్ చంద్రశేఖర్ కూడా ఈ విషయంపై నిర్మలా సీతారామన్‌కు లేఖ రాశారు. ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. సైనికుల సేవలు, త్యాగాలు వెలకట్టలేనివి. వారి కుటుంబసభ్యులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూసుకునే నైతిక బాధ్యత మనపై ఉంది. వారి సంక్షేమం కోసం ఖర్చుపెట్టే నిధులపై పరిమితి విధించడం సరికాదు. అని చంద్రశేఖర్ లేఖలో పేర్కొన్నారు.

దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికుల పిల్లల చదువుకయ్యే ఖర్చును నెలకు రూ.10 వేలకు కేంద్రం పరిమితం చేసింది. ఏడో వేతన సంఘం సిఫార్సుల మేరకు ఈ ఏడాది ఆరంభంలో ఈ పరిమితిని కేంద్రం విధించింది. రక్షణ శాఖ నిర్ణయం దాదాపు 3,400 చిన్నారుల భవిష్యత్‌పై ప్రభావం చూపించనుంది. సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో రక్షణ శాఖ కూడా ఈ విషయంపై పరిశీలిస్తున్నట్లు, త్వరలోనే నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

పాకిస్థాన్‌పై యుద్ధంలో భారత్ విజయం సాధించిన అనంతరం 1971 డిసెంబర్ నుంచి వీరమరణం పొందిన సైనికుల పిల్లల చదువులకు కేంద్రం నుంచి ఆర్థికసాయం అందుతోంది.

# 10,100 దిగువకు నిఫ్టీ

ముంబయి: వరుసగా రెండో రోజు దేశీయ సూచీలు నష్టాల్లో ముగిశాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య పరపతి విధాన సమీక్ష నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటించారు. దీనికి తోడు ప్రపంచ మార్కెట్లు కూడా బలహీనంగా ఉండటం మార్కెట్ సెంటిమెంట్‌పై ప్రభావం చూపింది. దీంతో ఆద్యంతం సూచీలు నష్టాల్లో వూగిసలాడాయి. సెన్సెక్స్ 200 పాయింట్లు కోల్పోగా.. నిఫ్టీ 10,100 దిగువకు పడిపోయింది. ఈ ఉదయం 70 పాయింట్ల నష్టంతో బలహీనంగా ప్రారంభమైన సెన్సెక్స్.. ఆ తర్వాత ఏ దశలోనూ కోలుకోలేక పోయింది. బ్యాంకింగ్ రంగాల షేర్లు కూడా నష్టపోవడంతో ఒడుదొడుకులను ఎదుర్కొన్న సూచీ.. చివరకు 205 పాయింట్లు దిగజారి 32,597 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ కూడా 74 పాయింట్లు నష్టపోయి 10,044 వద్ద స్థిరపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ. 64.49గా కొనసాగుతోంది. జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజీలో రిలయన్స్, టెక్‌మహీంద్రా, మారుతి సుజుకీ, హిందుస్థాన్ యునిలివర్, అంబుజా సిమెంట్ షేర్లు స్వల్పంగా లాభపడగా.. బాష్ లిమిటెడ్, హిందాల్కో, భారతీ ఇన్‌ఫ్రాటెల్, ఐషర్ మోటార్స్, వేదాంతా లిమిటెడ్ షేర్లు నష్టపోయాయి.

### డా.బి.ఆర్.అంబేద్కర్‌కు

# ఘనంగా నివాళులు

### ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది



విశాఖపట్నం : సామాజిక అస్పృశ్యతపై భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ పోరాటం నిరుపమానమని తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరక్టర్ హెచ్.వై.దొర అన్నారు. బుధవారం గురుద్వార దరి ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం వద్ద డా.బి.ఆర్.అంబేద్కర్ 61వవర్ధంతి సందర్భంగా సంస్థ అధికారులు, సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. సంస్థ కార్పొరేట్ కార్యాలయం ప్రాంగణంలోని బాబా బి.ఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహానికి సిఎండి పూలమాల వేసి అంజలి ఘటించారు. అణగారిన వర్గాల అభివృద్ధికి, తన జీవితాన్ని ధారపోసిన మహోన్నత వ్యక్తి అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, న్యాయశాస్త్ర కోవిదుడుగా, స్వాతంత్ర్య సమరయోధుడుగా, గొప్ప సంఘ సంస్కర్తగా ఆయన నిర్వర్తించిన పాత్రను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో సంస్థ డైరక్టర్లు టి.వి.యస్.చంద్రశేఖర్, బొడ్డు శేషుకుమార్, సిజిఎమ్‌లు కె.యస్.యన్.మూర్తి, పి.నాగేశ్వరరావు, ఓ.సింహాద్రి, వి.విజయలలిత, జి.శ్రీనివాసరెడ్డి మరియు ఏపియస్‌ఇబి ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సి.హెచ్.సాయిబాబు, రాష్ట్ర బి.సి విద్యుత్ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలాకి శ్రీనివాసరావు, ఏపీ ఎలక్ట్రిసిటీ బహుజన ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్.రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



# అపూర్వ సమ్మేళనానికి సర్వం సిద్ధం

## • అపూర్వ సమ్మేళనానికి సర్వం సిద్ధం • వీసీ ఆచార్య జి. నాగేశ్వర రావు

ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వ విద్యాలయం పూర్వవిద్యార్థుల సమావేశానికి సర్వం సిద్ధమయ్యింది. ఈ నెల 9వ తేదీన సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు బీచ్‌రోడ్డులో నిర్మించిన ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో దీనిని నిర్వహించనున్నారు. ఉపరాష్ట్రపతి ఎం.వెకయ్య నాయుడు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరవుతున్నారు. శనివారం ఉదయం బీచ్‌రోడ్డులోని కాళీమాత ఆలయం వద్ద నుంచి వైఎంసిఏ వరకు వాకథాన్‌ను నిర్వహిస్తున్నారు. దీనిని ఉపరాష్ట్రపతి ప్రారంభించి వాకథాన్‌లో పాల్గొంటారు. అనంతరం ఉదయం 9 గంటల సమయంలో బీచ్‌రోడ్డులో 14 కోట్లతో నిర్మించిన ఏయూ కన్వెన్షన్ సెంటర్‌ను ఉపరాష్ట్రపతి ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో ఉపరాష్ట్రపతి ఏయూ న్యాయ కళాశాలకు చేరుకుంటారు. అక్కడ కొద్దిసేపు గడిపి, తాను చదువుకున్న తరగతి గదిలో తన స్నేహితులతో అనుభూతులను పంచుకుంటారు. అనంతరం ఏయూ పూర్వవిద్యార్థుల సంఘం కార్యాలయాన్ని సందర్శించి, సంఘం ఛైర్మన్ గ్రంధి మల్లికార్జున రావు రూ 40 లక్షల వ్యయంతో నిర్మించిన జిఎంఆర్ స్మార్ట్ సెమినార్ హాల్, జిఎంఆర్ మల్టీపర్పస్ హాల్‌లను ఆయన ప్రారంభిస్తారు. అనంతరం ఇంజనీరింగ్ కళాశాలలో సీమెన్స్ సెంటర్‌ను, నార్త్‌క్యాంపస్‌లో క్యాంటీన్ భవనాలకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు బీచ్‌రోడ్డు కన్వెన్షన్ కేంద్రంలో పూర్వవిద్యార్థుల సమావేశం నిర్వహిస్తారు.



సిద్ధమవుతున్న ఏయూ కన్వెన్షన్ కేంద్రం

కార్యక్రమానికి ముందుగా నేవీ బ్యాండ్, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు.

పూర్వవిద్యార్థుల సమావేశానికి మాజీ కేంద్ర హెచ్‌ఆర్‌డి మంత్రి ఎం.పల్లంరాజు, హడ్కో ఛైర్మన్ ఎం.రవికాంత్, హాల్ సిఎండి టి.సువర్ణరాజు, జిఎస్ఐ డిజి ఎన్.ఆనందర రావు, ఏప్సీ ఛైర్మన్ ఆచార్య ఎస్.విజయరాజు, డిజిపి ఎన్.సాంబశివరావు, తెలంగాణ ఏసిబి డిజిపి డాక్టర్ జె.పూర్ణచంద్రరావు, సంగీత దర్శకుడు ఆర్.పి పట్నాయక్, వివిధ విశ్వవిద్యాలయాలకు ఉపకులపతులుగా పనిచేస్తున్న ఏయూ పూర్వవిద్యార్థులు మరెందరో ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక సావనీర్‌ను విడుదల చేస్తున్నారు.

దీనిలో పూర్వవిద్యార్థుల సంఘం లక్ష్యాలు, ప్రగతి, ప్రముఖుల సందేశాలు, అనుభవాలు, ఏయూ, ఏయూ అనుబంధ కళాశాలల వివరాలు, ఏయూ సాధింగించన ప్రగతి, ర్యాంకింగ్, అవార్డులు, క్రీడలు వంటివి దీనిలో ప్రతిబింబిస్తాయి. భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాలను సైతం దీనిలో పొందుపరచడం జరుగుతుంది.

# ఐపీఎల్-11.. ధోని బ్యాక్ టూ చెన్నై




ముంబయి: టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని ఐపీఎల్‌లో మరోసారి ఎల్లో జెర్సీలో కనిపించనున్నారు. చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) జట్టుపై రెండేళ్ల నిషేధం తర్వాత 2018లో జరిగే ఐపీఎల్ 11వ సీజన్లో ధోని తిరిగి అదే జట్టులో కొనసాగనున్నారు. బుధవారం జరిగిన ఐపీఎల్ పాలక మండలి సమావేశంలో రెండేళ్ల నిషేధానికి గురైన సీఎస్‌కే, రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్) జట్లకు 2015 సీజన్‌లో తమ జట్ల తరఫున ఆడిన ఐదుగురు ఆటగాళ్లు వచ్చే సీజన్‌లో తిరిగి అదే జట్లలో కొనసాగే వెసులుబాటు కల్పించారు. ఈ నేపథ్యంలో ధోని వచ్చే సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు తరఫున ఆడనున్నారు. అయితే వీళ్ల మాత్రమే కాక.. ఈ రెండేళ్లుగా రైజింగ్ పుణె సూపర్ జయింట్స్, గుజరాత్ లయన్స్ జట్లలో ఆడుతున్న ఆటగాళ్లు కూడా తిరిగి తమ పాత జట్లలో కనిపించే అవకాశం ఉంది. 2013 సీజన్‌లో సీఎస్‌కే, ఆర్ఆర్ జట్ల ఓనర్లు బెట్టింగ్, స్పాట్ ఫిక్సింగ్‌కి పాల్పడినట్లు రుజువు కావడంతో ఆ రెండు జట్లను రెండేళ్ల పాటు సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ మధ్యే ఈ జట్లపై ఉన్న నిషేధం పూర్తి కావడంతో చెన్నై, రాజస్థాన్ అభిమానులు సంబురాలు చేసుకున్నారు. అయితే ఐపీఎల్‌లో హాట్ ఫేవరెట్ జట్టు అయిన సీఎస్‌కే తిరిగి ఐపీఎల్ ప్రవేశం చేయడమే కాక.. దానికి మరోసారి ధోనినే సారథ్యం వహించడం.. చెన్నై అభిమానుల్లో మరింత ఆనందాన్ని నింపింది.

# వ్యవసాయ పథకాలకు ప్రచారకర్తగా అక్షయ్

దిల్లీ: రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూసార పరీక్షలు, పంటల బీమా వంటి వ్యవసాయ పథకాలకు బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ ప్రచారకర్తగా వ్యవహరించనున్నారు. బుల్లితెర ప్రకటనల ద్వారా ఆయా పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లేందుకు ఆయనను ప్రచారకర్తగా నియమించినట్లు వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారి ఒకరు వెల్లడించారు. దీనిద్వారా రైతుల్లో అవగాహన పెంపొందించొచ్చని పేర్కొన్నారు. ఇప్పటికే భూసార పరీక్షలకు సంబంధించిన ప్రకటన సిద్ధమైందని, బుల్లితెరపై త్వరలో ప్రసారం కానుందని తెలిపారు. దీంతో పాటు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, ప్రధానమంత్రి క్రిషి సించాయ్ యోజన, పరంప్రగత్ క్రిషి వికాస్ యోజన వంటి పథకాలకు అక్షయ్ ప్రచారకర్తగా వ్యవహరించనున్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com